# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 19, ఏప్రిల్, 2023 | 16 పేజీలు


## గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ



16లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 30





2లో..

# ఎమ్మెల్యేకు కౌన్సిలర్‌ల షాక్

- బిఆర్‌ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు
- ప్రాధాన్యత ఇవ్వనందున నిరసన
- అన్నింటికి ఆ ఇద్దరేనా...?

భూపాలపల్లి, ఎప్రిల్18, ప్రభాతవార్త

గత కొంత కాలంగా భూపాలపల్లి పురపాలక సంఘం కౌన్సిలర్‌లలో నెలకొన్న నిరసన జ్వాలలు మంగళవారం ఒక్కసారి బయట పడ్డాయి. ప్రజలతో ఎన్నుకోబడిన తమకు మున్సిపాలిటి పరిధిలో తగు విధంగా ప్రాధాన్యత ఇవ్వటం లేదని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తగిన అవకాశం కల్పించటం లేదని పలుమార్లు ఇప్పటికే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి పిర్యాదు చేసి విసిగి వేసారిన కౌన్సిలర్‌లు ఎట్టకేలకు మంగళవారం అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరను కలిసి అవిశ్వాసం ప్రవేశపెడుతున్నట్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు.

# జనగామ జెడ్పీలో అసమ్మతి సెగలు!



2లో..

- నిధుల పంపకాల్లో జడ్పీ చైర్మన్‌ను నిలదీత
- ఆలస్యంగా కొనసాగిన జడ్పీ సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్ర బీఆర్‌ఎస్ ప్రభుత్వ తీరుపై జనగామ జిల్లాలో నిత్యం ఏదో ఒకచోట అసమ్మతులు వెల్లువెత్తడం వెలుగులోకి వస్తున్నాయి. జనగామ జిల్లా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో 7వ స్థాయి సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈమేరకు పలువురు జడ్పీటీసీలు మండలాలు గ్రామాల అభివృద్ధి కొరకు జడ్పీచైర్మన్‌పై అసమ్మతి తెలుపుతూ జనగామ-సిద్దిపేట రోడ్డులోని అతిథిగృహంలోనే ఉండిపోయారు. ఈసమాచారం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అసమ్మతి తెలుపుతున్న వారిలో ఒకరిద్దరికి ఫోన్‌చేసి జడ్పీ కార్యాలయానికి పిలిపించి అసమ్మతులు తెలిపిన వారి డిమాండ్‌లు తెలుసుకుని సుమారుగా 3గంటల చర్చల అనంతరం బుజ్జగింపులు చేసినట్లు సమాచారం.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు



2లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ, ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

# అశేష శిల్పకళా సంపదకు రామప్ప నెలవు



2లో..

- యునెస్కో గుర్తింపులో సిఎం కేసీఆర్ కృషి అమోఘం
- కాకతీయులు ప్రజలకు చేసిన సేవలు మరువ లేనివి
- మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు
- సత్యవతి రాథోడ్, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

వెంకటాపూర్, ప్రభాతవార్త : కాకతీయులు ప్రజల కోసం చేసిన సేవలు మరువలేనివని, టెంపుల్, ట్యాంకులు నిర్మించి ప్రజలకు సాగునీటిని అందించడంతో పాటు ఆధ్యాత్మికత నింపేందుకు దేవాలయాలు నిర్మించారని పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రామప్ప దేవాలయంలో మంగళవారం పర్యాటకశాఖ, పురావస్తు శాఖల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య పర్యవేక్షణలో మంగళవారం జరిగిన ప్రపంచ వారసత్వ దినోత్సవం కార్యక్రమానికి మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావులతో పలువురు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# ఎమ్మెల్యేకు కౌన్సిలర్‌ల షాక్





(మొదటి పేజీ తరువాయి..)

దీంతో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి కౌన్సిలర్‌లు షాక్ ఇచ్చారు. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులు ఏక పక్ష నిర్ణయాలతో పాటు కౌన్సిలర్‌లను విస్మరించినందున అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 30 వార్డు కౌన్సిలర్‌లు ఉండగా మెజార్టీ స్థానాలు టిఆర్ఎస్ గెలవటంతో చైర్ పర్సన్‌గా సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్‌గా కొత్త హరిబాబును ఎన్నుకున్నారు. గత మూడేళ్ల నుండి మున్సిపాలిటికి సంబందించిన నిధుల విడుదల, ఆస్తిపన్ను, ఆదాయపు పన్ను, ఉద్యోగాల నియామకం వంటి అనేక విషయాల్లో కేవలం నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటి ఎన్నికల సమయంలో ఓటర్లను ఒప్పించి, మెప్పించి గెలిచిన అనంతరం కనీసం ఆయా వార్డులలో కనీస పనులను చేయలేని స్థితిలో ఉన్నామని, మున్సిపాలిటికి వచ్చే నిధులను ఏక పక్షంగా తమకు నచ్చిన కాంట్రాక్టర్‌లకు అప్పగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గతంలో ఎంఎల్ఎ దంపతుల దృష్టికి తీసుకుపోవటం జరిగిందని కౌన్సిలర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో అప్పులు చేసిన తమకు కనీసం గుర్తింపు లేకపోవటం పట్ల తమ భాదను వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం, డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు విషయంలో కౌన్సిలర్‌ల ప్రమేయం లేకుండా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ తమ దగ్గరికి వారికి కేటాయించటం జరిగిందని ఆరోపించారు. అటువంటప్పుడు తాము ప్రజలకు అర్హత కలిగి పేదలైన వారికి ఎం సమాదానం చెబుతామని వారు ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం మున్సిపాలిటి పరిధిలోని 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల జాబితాను మున్సిపల్ అధికారులు నోటీస్ బోర్డుపై వేయగా అప్పటినుండి నిరసన సెగలు ప్రారంభం అయ్యాయి. చిలికి చిలికి గాలివానలా మారి ఎట్టకేలకు అవిశ్వాసంకు దారితీసింది. పార్టీ కార్యక్రామాలతో పాటు, మున్సిపాలిటి పరిధిలో జరిగే పలు కార్యక్రమాలకు కేవలం రబ్బర్ స్టాంప్‌గా పిలిచిన వారు ఎట్టకేలకు అర్హత కలిగిన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకుండా అనర్హత కలిగిన వారికి కేటాయంచటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్‌లు సోమవారం సమావేశం నిర్వహించి అవిశ్వాసంకు నిర్ణయం తీసుకున్నారు. లబ్ధిదారుల జాబితా విషయంలో తమ వార్డులలో కనీసం తమను సంప్రదించకుండా ఏక పక్షంగా జాబితాను రూపొందించటం జరిగిందని ఆరోపిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు ప్రకటించారు. అంతేకాకుండా మున్సిపాలిటికి చెందిన నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చుచేయటంతో పాటు తాత్కాలిక ఉద్యోగుల నియామకాల్లో లక్షలాది రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటిలో జరిగిన అవినీతి అక్రమాల విషయలో సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజాప్రతినిధులతో పాటు పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున నిరసన సెగలు రావటం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

### హడావుడిగా కమీషనర్ బదిలీ వెనుక మతలబు ఏంటో

భూపాలపల్లి మున్సిపాలిటి చైర్ పర్సన్ , వైస్ చైర్మన్‌పై స్వంత పార్టీకి చెందిన కౌన్సిలర్‌లు అవిశ్వాసంకు నోటీస్‌లు ఇవ్వటంతో రాజకీయ వేడి సంతరించుకుంది. ఈ క్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటి కమీషనర్‌గా పనిచేస్తున్న పూజారి అవినాష్‌ను రిలివ్ చేసి భూపాలపల్లి ఎంపిడివోగా పనిచేస్తున్న అనిల్‌కుమార్‌కు భాద్యతలను అప్పగించారు. భూపాలపల్లి ఎంపిడిఓగా పనిచేస్తున్న అనిల్‌కుమార్‌కు పూర్తి భాద్యతలతో మున్సిపల్ కమీషనర్‌గా బాద్యతలు అప్పగించటం పట్ల మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# అశేష శిల్పకళా సంపదకు రామప్ప నెలవు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 810 సంవత్సరాల క్రితమే గ్రౌండ్ మ్యాప్‌తో, భూ కంపాలను తట్టుకునే విధంగా ఆలయం నిర్మిచండం కాకతీయు శిల్పకళా నైపుణ్యానికి అద్దం పడుతుందని తెలిపారు. రామప్ప దేవాలయంలో నిర్మించిన కట్టడంతో తేలియాడే ఇటుకలు వాడారని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రామప్ప దేవాలయానికి యునెసో ౖ గుర్తింపు కోసం మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ పాండురంగా రావు, కవితలు ఎంతో కృషిచేశారని, ముఖ్యమంత్రి సహకారంతో యునెస్కో గుర్తింపు రావడం జరిగింది. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సింఎ కేసిఆర్ ప్రపంచ వారసత్వ దినోత్సవం ములుగు జిల్లా రామప్పలోనే జరుపుకోవాలని సూచించడం ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ములుగు ఎమ్మెల్యే డా. సీతక ౖ మాట్లాడుతూ రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడం మనందరికి గర్వకారణమని, కాకతీయుల ముందు చూపు ఎంతో గొప్పదని ఆమె కొనియాడారు. విజయజ్యోతి రామప్ప నాట్యశాస్త్ర పుస్తకాన్ని మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్, కలెక్టర్ కృష్ణఆదిత్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, తెలంగాణ ఫిలిం చైర్మన్ అనిల్ కురుమచలం, పర్యాటక శాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కార్పోరేషన్ చైర్మన్ గుండు సుధారాణి, జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు కో ఆర్డినేటర్ పాండురంగారావు, కరీంనగర్ కలెక్టర్ ఆర్‌వి. కర్ణణ్, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, బలగ జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిప పీఓ అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్, డీఆర్వో కూతాటి రమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీలు బుర్ర రజిత సమ్మయ్య, గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఈఓ శ్రీనివాస్, బలగం సినిమా నటీనటులు, ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.









## సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు టెలికాన్ఫరెన్స్




తొర్రూరు రూరల్, ప్రభాతవార్త :
గత సంవత్సర కాలంగా కరోనా లేదని హాయిగా ఊపిరి పీల్చుకుంటున్న ప్రజలకు నేడు తొర్రూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 9 మందికి కరోనా సోకిందని వందంతులు రావడంతో, హుటాహుటిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొర్రూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలలో వచ్చిన కరోనా కలకలంపై మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్, అర్‌డిఓ, జిల్లా వైద్యాధికారి, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, పాఠశాల, కాలేజి సిబ్బందితో టెలికాన్ఫిరెన్సు నిర్వహించి, ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలని, ప్రజలకు అందోళన చెందాల్సిన అవసరం లేదని,అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కరోనాపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి దిశా నిర్దేశం చేశారు.

# జనగామ జడ్పీలో అసమ్మతి సెగలు..!

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా జడ్పీటీసీలు అసమ్మతి తెలుపడం ద్వారా స్థాయిసంఘాల సమావేశాలు ఆలస్యం కావడంతో మీటింగ్‌కు వచ్చిన జిల్లా అధికారులు ఇబ్బందులకు గురై చివరకు సమావేశాల్లో పాల్గొనకుండానే వెళ్లడం జరిగిందని పలువురు వాపోయారు.

### నిధుల పంపకాల్లో జడ్పీచైర్మన్‌ను నిలదీత..:

వెనుకబడిన పల్లెలు,మండలకేంద్రాల్లో జరగాల్సిన అభివృద్ధికి వచ్చిన నిధుల్లో జిల్లాపరిషత్ చైర్మన్ 30శాతం నిధులను తన ప్రాంతానికి తరలించుకపోవడంతో మిగతా నిధుల్లో అభివృద్ధికి సరిపోక గ్రామాల్లో ఇబ్బందులు వస్తున్నాయని, జడ్పీచైర్మన్‌తోపాటు సమానంగా జిల్లాలోని అన్ని మండలాలకు ఒకే పద్ధతిలో నిధుల పంపకాలు జరగాలని డిమాండ్ చేశారు. ఎవరి అనుమతి లేకుండా వచ్చిన నిధుల్లో చైర్మన్‌ను 30శాతం నిధులు కేటాయింపులు జరిగితే మిగతా వారి పరిస్థితి ఏమిటని చైర్మన్‌ను నిలదీసినట్లు వినికిడి. ఇప్పటికైనా నిధుల పంపకాల్లో తీరుమార్చుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు.

### గత నెలరోజుల్లో అవిశ్వాసం పెట్టనున్న పాలకవర్గం..?

జిల్లాపరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తన తీరును మార్చుకోవాలని లేనిపక్షంలో అసమ్మతి సభ్యులందరు కలిసి నెలరోజుల్లో అవిశ్వాసం పెట్టడం జరుగుతుందని, చైర్మన్‌కు మూకుమ్మడిగా తెలిపినట్లు సమాచారం ఇట్టి విషయంపై చైర్మన్ సైతం విలేకరులతో మాట్లాడుతూ అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు ఉన్నాయని వాటిని సర్ధుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అసమ్మతులు అవిశ్వాసాలు అన్ని అబద్దాలేనని కొట్టిపారేశారు.







# బొద్దుగొండ వద్ద బోల్తా కొట్టిన కారు

### జాతీయ రహదారిపై ప్రమాదం

**గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలంలోని బొద్దుగొండ గ్రామం వద్ద ప్రమాదకరంగా ఉన్న జాతీయ రహదారిపై మంగళవారం మరో కారు ఫల్టీ కొట్టింది. హైటెన్షన్ విద్యుత్ లైన్ కింద పనులు పూర్తి చేయకుండా వదిలేసిన రోడ్డు పూర్తిగా గోతులమయంగా మారి వాహనాల ప్రమాదాలకు దారి తీస్తున్నది. గతంలో పలు కార్లతో పాటు ద్విచక్రవాహనాలు కూడా ఈ రోడ్డుపై ప్రమాదాలకు గుం ́య్యాయి. ఇంత జరుగుతున్నా ఎన్‌హెచ్ అధికారులకు మాత్రం ఈ రోడ్డు దుస్థితి పట్టకుండా పోయింది. అర్థాంతరంగా నిలిచిపోయిన పనులు వాహనదారులకు శాపంగా మారింది. బొద్దుగొండకు అటువైపు, ఇటువైపు నుండి వేగంగా వచ్చే వాహనాలు గుంతలమయంగా ఉన్న రోడ్డుపై తరచు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇక్కడ రోడ్డు బాగా ఉండదని తెలియని కొత్తవారే ఈ ప్రమాదాలకు గురువుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కొత్తగూడెం వైపు నుండి వరంగల్‌కు నలుగురు వ్యక్తులు వెళుతున్న కారు బొద్దుగొండ వద్ద ప్రమాదానికి గురైంది. రోడ్డు బాగానే ఉందికదా అన్న నమ్మకంతో వేగంగా



వెళుతున్న క్రమంలో దగ్గరికి వచ్చేంతవరకు గుర్తించని పరిస్థితిలో సడన్ బ్రేకు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా అదుపు తప్పిన కారు పక్కనున్న పొలాల్లోకి దూసుకుపోయింది. ఈ క్రమంలో టైర్‌కు రాయి తగిలి అది పేలడంతో కారు ఫల్టీ కొట్టిందని కారులో ఉన్నవారు చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాద శబ్దం విని అక్కడికి పరుగెత్తుకొచ్చిన గ్రామస్తులు కారులో ఉన్న వారిని రక్షించే చర్యలు చేపట్టారు. కారులో ఉన్న వారిలో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు గ్రామసు_ులు తెలిపారు. ఎన్‌హెచ్ అధికారులు ఇప్పటికైనా ఈ రోడ్డు దుస్థితిపై దృష్టి సారించి రోడ్డును బాగు చేయించాలని, లేదంటే కనీసం మొరం పోయించైనా గోతులు లేకుండా చదును చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతి ఏడాది సొంత ఖర్చుతో మహిళా క్రీడోత్సవాలు నిర్వహిస్తాం

### - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నల్లబెల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహిళలను ప్రోత్సహించి వారి సాధికారతను పెంపొందించే విధంగా నిర్వహించిన క్రీడలు వారిలో ఎంతో స్ఫూర్తిగా నింపాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గత నెలలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్ది ఆధ్వర్యంలో రెండవ సారి నిర్వహించిన మహిళా క్రీడోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో క్రీడల్లో పాల్గొని గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతులతో పాటు క్రీడల్లో పాల్గొని ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహిళా క్రీడోత్సవాలు విజయవంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఇదే విధంగా సొంత ఖర్చులతో మహిళా క్రీడోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకొని మరింత బలాన్ని చేకూర్చే విధంగా ఆశీస్సులు అందజేయాలని కోరారు. అదేవిధంగా మహిళా సమాఖ్య సంఘాలు ఆర్థికంగా వృద్ధి చెందే విధంగా కుటీర పరిశ్రమల ఏర్పాటు కొరకు తప్పకుండా కృషి చేసి వారికి ఉపాధి మెరుగుపడే విధంగా అన్ని విదాల సహకరిస్తామని భరోసా అందించారు. మహిళా ఐక్యతను చాటుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులంతా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీముబాకర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపిపి ఊడుగుల సునీత, ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళి, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారామ్, యాదవ్, ఎంపిటిసి జన్ను జయరావు, ఏపీఎం సునీత, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయకుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ గోనెల పద్మ నరహరి, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మండల పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందత్వాన్ని నిర్మూలించేందుకు కంటివెలుగు కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. కంటి పరీక్షా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కండ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగ్గం మహేందర్, డాక్టర్ వనమాల, సూపర్‌వైజర్ రవీందర్, ఏఎన్ఎం రోజ, విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏఎన్ఎం రోజ, విజయలక్ష్మి, ఆప్తాలమిక్ ప్రసన్న జ్యోతి, రంగు వెంకటేశ్వర్లు, డాటా ఆపరేటర్ ప్రవీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడోద్దు- ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

రైతులు ఎవరు అధైర్య పడోద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపాలపురం మండల కేంద్రంలో గత సంవత్సరం పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో మిర్చి, మొక్కజొన్న వరి పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. ఎవరు కలత చెందవద్దన్నారు. ఇటీవల అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎకరానికి రూపాయలు పదివేలు నష్టపరిహారం అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముస్లిం సోదరుల కోసం ఎక్కడ లేని విధంగా పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఏడిఏ ఉషాదయాల్, ఏవో దయాకర్, హర్టికల్చర్ అధికారి జ్యోతి, రైతు మండల సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, బండి జగన్నాథం, మోడెం విద్యాసాగర్, నీలం పైడయ్య, శంకేషి కమలాకర్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, కూస రమేష్, ముదురకోల కృష్ణ, గుండెకారి రంగారావు, ఏఇవోలు రాజేష్, మధు, హనుమంతు, ముదురకోల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## నల్లబెల్లం పట్టివేత

**కొత్తగూడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండలంలోని కార్లాయి శివారు తండాలో గుడుంబా కాసేందుకు నిల్వ చేసి ఉంచిన నాలుగున్నర క్వింటాళ్ల నల్లబెల్లం, 20 కిలోల పటిక పట్టుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు తండాలో దాడులు నిర్వహించి బెల్లం నిల్వ చేసిన బోడ వీరన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉపాధిహామి కూలికి గాయాలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోపాకుల చెరువు వద్ద ఉపాధిహామి పనులు చేస్తున్న ఉపాధిహామి కూలీ కాలిపై గడ్డపార పడి మంగళవారం గాయమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన వీరమల్ల దిలీప్ అనే వ్యక్తి ఉపాధిహామి పనుల కోసం వెళ్లాడు. కోపాకుల చెరువులో గడ్డ పారతో మట్టిని తవ్వుతున్నాడు. ఈ క్రమంలోనే గడ్డపార తాన కాలిపిపై పడటంతో తీవ్ర గాయమైంది. దీంతో వెంటనే సహచర కూలీలు ఆసుపత్రికి తరలించారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

**ఖానాపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మనస్థాపానికి గురైన మహిళా పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చిలుకమ్మనగర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పాల్త్యా రేణుక(35) ఇంటి పక్కన వారితో గొడవ జరగడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని అన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన వీణవంక శంకర్ గ్రామ పంచాయతి కార్మికుడు మంచినీటి సరఫరా పైప్‌లైన్‌లో మట్టి కూరుకుపోయి మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రార్థీవ దేహనికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్, సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు ముస్కు రాజు, గంగాడి అశోక్‌రెడ్డి, పుట్టపాక రాజేందర్, శ్రీరామోజు బిక్షపతి, వేముల భగవన్‌రెడ్డి, లోనె తిరుపతి, రమణాచారి తదితరులు ఉన్నారు.

## కాల్‌నాయక్‌తండాలో ఘనంగా దుర్గమ్మ వేడుకలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్‌తండాలో దుర్గమ్మకు బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి నుంచి గిరిజన మహిళలు దుర్గమ్మకు ప్రత్యేకంగా పాలు, పాయసంతో బోనాలను తయారు చేసి డప్పు చప్పుళ్ల మధ్య తండాలోని గిరిజనులు దుర్మమ్మ ఆలయంకు వెళ్లారు. మంగళవారం ఉదయం ఆలయంలోని తల్లికి నైవేద్యం సమర్పించి యాటలతో తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ రజిత, వీరన్న, ఉపసర్పంచ్ విజేందర్, వార్డు సభ్యులు బిక్కు రాజు, భద్రు, గోవిందు, లావుడ్య బద్రు, బాదావత్ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఏఎన్ఎంను పరామర్శించిన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు

*కాటారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన చీడెం ముత్తక్క అనే రెండవ ఏఎన్ఎం కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతుంది. కాగా విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ మహిళా కార్యదర్శి అంగోత్ సుగుణ ఆధ్వర్యంలో పరామర్శించి ఓదార్చారు. మెరుగైన చికిత్స కోసం ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. అదేవిధంగా ఆరోగ్యం మెరుగుపడే విధంగా చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు. ఈపరామర్శలో ఏఎన్ఎం పద్మ, పార్వతి, సుజాత, శ్యామల తదితరులు ఉన్నారు.

## ఇతిహాసాలు నేటి సమాజానికి ఆచరణీయం

**-ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు**

*మల్హర్‌రావు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



పౌరాణిక ఇతిహాషాలు నేటి సమాజానికి ఆచరణీయం అని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని లవకుశ యక్షగాన కథ ప్రారంభోత్సవానికి ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు హజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా యక్షాగాన కథ, కళలను మం,ఇ ఆదరణ లభిస్తోందని నేటి సమాజానికి రామాయణం, లవకుశ, మహభారతంలాంటి ఇతిహసాలు ఆచరణీయం అన్నారు. గ్రామీణ యక్షాగాన, ఒగ్గు, జానపద కళాకారులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహించి కళాకారులను గుర్తించాలని కోరారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమీషనర్ అనిల్ కుమార్‌కు ఘన సన్మానం

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్‌గా భూపాలపల్లి యంపిడిఓ కే.అనిల్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా యంపిడిఓల సంఘం తరపున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓల సంఘం జిల్లా అధ్యక్షులు, మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, గణపురం, టేకుమట్ల, మొగుళ్లపల్లి యంపిడిఓలు డాక్టర్ అరుంధతి, అనిత, కృష్ణవేణి, జిల్లా పరిషత్ సూపరిండెంట్ విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదోడు బంగ్లాలో ఉంటే భరించలేని ఎమ్మెల్యే

**-పేదోడు పూరి గుడిసెల్లో ఉండటమే మీతండ్రి ఆశయమా**

**-ధన్వాడలో బంగ్లా కట్టిండు కానీ బడికి బెంచీలైనా ఇచ్చాడా..**

**-దుద్దిళ్ల కుటుంబాన్ని ఇకనైనా నమ్మి మోసపోవద్దు..**

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**



*కాటారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

మండలంలోని దామెరకుంట గ్రామంలో చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్‌లు మంగళవారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2009నుంచి 2018వరకు ప్రతి ఎన్నికల్లో మండల ప్రజలు మెజార్టీ ఇచ్చారని, మెజార్టీ ఇస్తుంటే మంథని, ధన్వాడతో పాటు ఇతర దేశాల్లో మేడలు, బంగ్లాలు కట్టుకుంటున్నాడని, ఆస్తులు సంపాదించుకుంటున్నాడని పుట్ట మధు విమర్శించారు. మొదటి సారిగా 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికై దామెరకుంట గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సొంతింటి కల నెరవేర్చాలనే ఆలోచనతో 29డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పుట్ట మధు తెలిపారు. నాలుగేండ్లుగా ఎమ్మెల్యేగా దామెరకుంట గ్రమాంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు ఎందుకు పూర్తి చేయించలేదో చెప్పాలన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు పూర్తయి పేదోడు బంగ్లాలో ఉండాలన్నదే దుద్దిళ్ల కుటుంబ నైజమన్నారు. తండ్రి ఆశయాల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని పదేపదే చెబుతున్న ఎమ్మెల్యే తండ్రి ఆశయాలు ఏంటో చెప్పాలన్నారు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు హత్యరాజకీయాలు చేయలేదా అని ప్రశ్నించారు. ఆనాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న దుద్దిళ్ల కుటుంబం ఏఒక్కరికైనా ఇండ్లు నిర్మించి ఇచ్చారా అని ప్రశ్నించారు. పేదోడు ఎప్పటికీ పూరి గుడిసెల్లో ఉండాలన్నదే తండ్రి ఆశయమాఅని ఎద్దేవా చేశారు. వారితో పాటు దామెరకుంట ఎంపిటసీ బాసాని రవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జానర్ధన్, రైతుబంధు అధ్యక్షుడు రాజబాపు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, కాళేశ్వర దేవస్థాన ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విఠల్, నియోజకవర్గ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటస్వామి, ముకుంద, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకానీ సడవలి, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, దుర్గారావు, ముక్తి తిరుపతి, కాపురబోయిన భాస్కర్, జక్కు శ్రావణ్, రామిళ్ల రాజు, ఇప్ప నాగరాజు, చీర్ల మల్లారెడ్డి, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## ప్రాచీన కళలను కాపాడుకోవాలి

**-లవకుశ యక్షగాన కథ ప్రారంభంలో చల్లా**

*మల్హర్‌రావు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



పురాణ ఇతాహసాలు రామయణం నుండి మొదలుకొని, లవకుశ, యక్షగాన, ఒగ్గు తదితర అంతరించిపోతున్న ప్రాచీన కళలను, కళాకారులను కాపాడుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని లవకుశ యక్షగాన కథ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హజరై లవకుశ నాటక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. పురాణ ఇతిహసలు నాటి నుంచి నేటి వరకు ఎంతో ప్రాచుర్యం పొందుతున్నాయని సామాన్య ప్రజలకు అర్ధమయ్యేరీతిలో వినసొంపుగా ఆహ్లాదం కలిగిస్తూ ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రదర్శన చేయడం గొప్ప విషయమన్నారు. శ్రీరాముని ఆశీస్షులు మంథని ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి కళలను, కళాకారులను తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రోత్సహిస్తూ ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించి రూ.5వేల ఆర్థిక సహయాన్ని అందజేశారు. వారివెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా జడ్పీ ఛైర్‌ఫర్సన్ శ్రీహర్షిణీ జన్మదిన వేడుకలు

*కాటారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్ధన్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో తోట జనార్ధన్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, మహిళా విభాగం సీనీయర్ నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, యూత్ అధ్యక్షుడు కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగోర్ల వెంకటస్వామి, ఉప్పు సంతోష్, పసుల శంకర్, పంతకాని సడువలి తదితరులు పాల్గొన్నారు.

## గద్దమడుగు గ్రామంలో ఇంటింటి సర్వే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామంలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సింటమేటింగ్ మాస్ స్క్రీనింగ్ సర్వేను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి యాంటిలార్వా స్ప్రేయింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మలేరియా అదికారి గొంది వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హనుమంతు, హెచ్.ఎస్.సాగర్, హెచ్.ఏ.నర్సింహారావు, చలపతి, పలువురు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కేసులు తప్పవు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బాలల పరిరక్షణలో కమిటీల పాత్ర ప్రధానమైనది
- బాలల స్నేహపూర్వ జిల్లాగా మార్చాలని పిలుపు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



బాల్య వివాహాలను ప్రోత్సహించినట్లు తన దృష్టికి వచ్చినట్లయితే నేనే కేసులు పెట్టిస్తానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రోజున హన్మకొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో హనుమకొండ వరంగల్ జిల్లాలకు చెందిన మండల పరిషత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్లకు బాలల పరిరక్షణ కమిటీ విధి విధానాలు అంశాలపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు కమీషన్ సభ్యులు కే.శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ చిన్న చిన్న సాకులతో, ఆర్థిక లేమి కారణంతో ముక్కు పచల్చలారని పిల్లలకు పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్ జీవితాన్ని నాశనం చేస్తున్నారని, ఇలాంటి హేయమైన చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడవద్దని, పిల్లలకు విద్యను ఆయుధంగా అందించి వారికి దిశ నిర్దేశనం చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన బాల్య వివాహాలను జరిపిన సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని సంబందిత వివాహ నిరోదక అధికారులకు సూచించారు. అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాల ద్వారా పేద పిల్లలకు ఉచిత గురుకుల విద్యను అందించి కార్పొరేటర్ విద్య సంస్థలకు దీటుగా విద్యనందిస్తుందని సంక్షేమ గురుకుల పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఉన్నత చదువులు చదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ కే.శోభారాణి మాట్లాడుతూ బాలల హక్కుల కమిషన్ బాలల హక్కుల పరిరక్షణ ద్యేయంగా పనిచేస్తూ జిల్లా జిల్లాలోని బాలల సంక్షేమ సమితి బాలల పరిరక్షణ విభాగం వారితో సమన్వయం చేస్తూ సమస్యలు ఉతప్పనమైన చోట అక్కడ కమిషన్ బెంచ్ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, అశ్వినితానాజీ వాకడే, డీఆర్డివోలు ఆకారం శ్రీనివాస కుమార్, సంపత్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి వి.జగదీశ్వర్, ఆర్జీడీ బి.ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా సంక్షేమ అధికారులు బ ఎం. సబిత, ఎం, శారద, బాలల రక్షా భవన్ కోఆర్డినేటర్ కే.శిరష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్లు అన్నమనేని అనిల్ చందర్‌రావు, కే. వసుద పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివి అభివృద్ధి చెందాలి

- డాక్టర్ డీటీ.చారి ఏజీవో

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :




పట్టుదల, క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధంగా చదివి అభివృద్ధి చెందాలని డాక్టర్ డీటీ.చారి ఏజీవో అన్నారు. హన్మకొండ జిల్లా వడ్డేపల్లిలోగల పింగిలి మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఒయాసిస్ మిస్పాల్ విన్నర్స్ ఎల్ త్రీ వర్క్‌షాప్‌ను కళాశాల విద్యాఅకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.చంద్రమౌళి తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల విద్య ఏజీవో అయిన డాక్టర్ తిరువెంగళచారి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ హన్మకొండలో జరుగుతున్నందుకు సంతోషంగా ఉందని, విద్యార్థులు పట్టుదలతో క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివి అన్ని వనరులను ఉపయోగించుకొని అభివృద్ధిలోకి రావలని కోరారు. తద్వారా సమాజానికి సేవచేసే అదృష్టం కలుగుతుందని ఆయన సూచించారు. ఈ వర్క్‌షాప్‌కు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి రెండవ, చివరి బ్యాచ్‌లో 70మంది విద్యార్థులు హాజరై శిక్షణ పొందుతున్నారని, ఇటువంటి సదవకాశాన్ని విద్యార్థులుఅందరూ ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ గుజరాత్‌లో ఉన్న ఒయాసిస్ స్వచ్ఛందసంస్థ కళాశాల విద్యాశాఖ తెలంగాణ ఇద్దరి పర్యవేక్షణలో పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల ఒయాసిస్ నిస్పాల్ విన్నర్‌ఎల్ త్రీ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఇది ఐదురోజుల పాటు రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుందన్నారు. దీనిని దివ్యదీప్తి భవన్‌లో ఈనెల 16నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరం కోఆర్డినేటర్ డా.ఎం.రాబాబుతోపాటు శిక్షకులు డా.కె. సరోజినిచక్రవర్తి, డా.బి.యుగంధర్, డా.జయకాగడ, డా.మనోజ్‌కుమార్ దయాకర్, జి.రవికుమార్ రాష్ట్రంలో ఉన్న వివిధ కాలేజీల నుంచిహాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పింగిలికళాశాల ఫ్యాకల్టీ మెంబర్లు వైస్‌ప్రిన్సిపాల్ డా.సుహాసిని, డా.రామకృష్ణారెడ్డి, కంట్రోలర్, డా.శిరీష, అకాడమిక్ కోఆర్డినేటర్‌డా.పార్వతి, డా.రేణుక, డా.శిరీష,లైబ్రేరియన్ జగదీష్ పాల్గొన్నారు.

# జెఎల్ఎం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ లిమిటెడ్‌లో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఆదేశాలు ఇవ్వాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సీఎం కేసీఆర్‌కు లేఖ విడుదల చేశారు. రాష్ట్రం ఏర్పాటైన తరువాత సదరన్ కార్పోరేషన్‌లో జెఎల్ఎం ఉద్యోగాల భర్తీకి మూడు నోటిఫికేషన్‌లువిడుదల చేస్తే నార్తరన్ కార్పోరేషన్‌మాత్రం ఒకే ఒక నోటిఫికేషన్‌విడుదల చేసిందని, 2021లో 2503జెఎల్ఎం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటన ఇచ్చి ఇంతవరకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం వల్ల నిరుద్యోగులు నిరాశలో ఉన్నారని, సీఎం చొరవతీసుకుని జెఎల్ఎం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌పీడీసీఎల్ సీఎండిగోపాల్‌రావు కూడా నోటిఫికేషన్ విడుదలకు చొరవ తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తిచేశారు. విద్యుత్ ఉద్యోగులకు ఏడుశాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న విధంగానే నిరుద్యోగుల పక్షాన కూడా ప్రభుత్వం ఆలోచించి ఖాళీగా ఉన్న జెఎల్ఎం పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేయాలని అభిప్రాయం వ్యక్తంచేశారు.




# పంచాయతీ కార్యాలయానికి విధులు నిర్వహణ నిమిత్తం వచ్చిన అధికారిని అడ్డుకున్న సర్పంచ్

పర్వతగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని ఇస్లావత్ తండాలో పంచాయితీ కార్యాలయానికి విధులు నిర్వహణ నిమిత్తం వచ్చిన అధికారిని,సిబ్బందిని సర్పంచ్ కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు.తనపై ఉపసర్పంచ్ ఫోర్జరీ సంతకం చేసినట్లుగా ఫిర్యాదు చేసినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని సర్పంచ్ ఇస్లావత్ రమేష్ తన బంధువుల ఇంట్లో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయంకు రానివ్వకుండా అడ్డుకొని కార్యాలయానికి తాళం వేశారు.దీంతో ఎంపీటీవో, ఎంపీవోకు సమాచారమిచ్చి విధులకు ఆటంకం కలిగించారు అని పోలీస్ స్టేషన్లో పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు ఫిర్యాదు చేశారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:




రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మంగళవారం చింతగట్టు కెనాల్ దగ్గర కేఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన 53, 54వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. సొంత స్థలాలు ఉన్న వారికి ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. ఇదే సమయంలో బిజెపి కాంగ్రెస్‌లపై మంత్రి మండిపడ్డారు. తమ పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలను ఇక్కడ అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటి వాళ్ల వల్లే ఇవ్వాళ అన్ని రకాల ధరలు పెరిగాయని ఎద్దేవా చేశారు. విభజన హామీలు కూడా నెరవేర్చని వారు విచిత్రంగా మాట్లాడుతున్నారు. అలాంటి వాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే పార్టీ శ్రేణులు అలాంటి వాదనలను తిప్ప కొట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ లాంటి పార్టీ దేశంలోనే లేదన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుటూ, ఏ కారణం చేతనైనా కార్యకర్త చనిపోతే, రూ.2లక్షల చెక్కులను అందజేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని చెప్పారు. 80లక్షల సైనికులుగా గల కార్యకర్తలు మంచి సమర్థవంతమైన, అనుభవం గల యువ నాయకత్వం మన బలం అన్నారు. సీఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉందన్నారు. మంత్రి ఎర్రబెల్లి నాయకత్వంలో పల్లెలు బాగుపడ్డాయని, అవార్డులు వస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అవినీతి లేకుండా గొర్రెలు పంపిణీ చేస్తాం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ**

**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

గొర్రెల పంపిణీలో అవినీతికి తావు లేకుండా పకడ్బందిగా అమలు చేస్తామనీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు.గొర్రెల పంపిణీలో ఉన్న సమస్యలను గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రంలో గొర్రెల బదులు నగదు బదిలీ ద్వారా పథకం అమలు చేసి అవినీతికి అవకాశం లేకుండా చూడాలని కోరనైనది.ఒకవేళ గొర్రెలే పంపిణీ చేసిన యాదవ, కురమ యువతకు గొర్రెల బదులు దళిత బంధులాగా ఇతర యూనిట్ల కొనుగోలుకు అవకాశం కల్పించాలని కోరనైనది.మన జిల్లాకు కడప, చిత్తూరు, కర్ణాటక జిల్లాలలో కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ ఎండలు ప్రయాణంలోనే సగం మరణించే అవకాశం ఉన్నందున గొల్లకురుమలకు నచ్చిన



చోట కొనుగోలుకు అవకాశం కల్పించాలని కోరారు.ఇవే కాకుండా గొర్రెల గ్రౌండింగ్ కమిటీలో పశువైద్యాధికారులు ఉండాలని,కుల ధృవీకరణ సర్టిఫికెట్ల బదులు గతంలో మాదిరిగా సొసైటీ అధ్యక్షులు సంతకాలతో అవకాశం కల్పించాలని,చనిపోయిన సభ్యుల నామినీకి ఫ్యామిలీ సర్టిఫికెట్ కాకుండా మరణ ధృవీకరణ పత్రం ద్వారా అవకాశం కల్పించాలని కోరారు.జిల్లాలో మొదటి విడత 10,470 మంది లబ్ధిదారులకు బదులు 10,189 లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ జరిగిందని,మొదటి విడత లబ్ధిదారులకు ఇవ్వవలసిన దానాభాస్రాలు, మెడికల్ కిట్లు పూర్తిస్థాయిలో అందించలేదని, రెండో విడత బి లిస్టులో 12,782 మంది లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉందని వారు వివరించారు.మొదలగు గొర్రెల పంపిణీ పథకం పంపిణీలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెల పంపిణీలో అవినీతికి తావు లేకుండా పకడ్బందిగా అమలు చేస్తామని ఈ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, ఖానాపురం సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాసా ప్రవీణ్ కుమార్ యాదవ్, గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు రవి, జక్కుల మల్లేష్, నాంచారి కుమారస్వామి, జక్క రవి, మజ్జిగ రాంబాబు, జలిక లింగన్న, కంచ ఐలయ్య, నిమ్మల శ్రీనివాస్, నానబోయిన సమన్, బోళ్ల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట మార్కెట్లో జరిగే దోపిడిని అరికట్టాలి

**నెక్కొండ ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

అరుగు తరుగు పేరిట మార్కెట్లో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా, ఏఐసికెఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా, వరంగల్ జిల్లా నాయకులు, చిర్ర సూరి, అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా నాయకులు కత్తుల కొమురయ్యలు మాట్లాడుతూ నెక్కొండ వ్యవసాయ మార్కెట్కు రైతుల పండించిన మొక్కజొన్న పంటలను అమ్మడానికి తీసుకువస్తుంటే, తరుగు పేరిట పది కిలోల వంటను తీసుకోవడం చాలా అన్యాయమైనది. దీనిపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎలాంటి తరుగు లేకుండా రైతుల పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో తరుగు పేరిట రైతుల పంటను దోచుకుంటున్న వారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నెక్కొండ,



చెన్నారావుపేట మండలాల సంయుక్త కమిటి కార్యదర్శి అడ్డూరి రాజు, దాసరి వెంకటయ్య, బానోతు లాల్, మంగమ్మ, బోడ బాలు, బానోతు చార్య, భూక్య జ్యోతి, దాసరి వెంకటమ్మ, బోడ రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## రెడ్లవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని, ఆయన భారత రాజ్యాంగాన్ని మహోన్నతంగా రచించి భారత ప్రజల దిక్సూచిలా నిలిచిన మహనీయుడని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన కృషి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, విగ్రహ దాత బియ్యాల భీంరావు, శ్రీలత, ప్రసాద్, ప్యాక్ చైర్మన్ జలగం సంపత్‌రావు, మారం రాము, మాజీ ఎంపిపి ఆవుల చంద్రయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, నెక్కొండ మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ ప్లీనరీ సమావేశానికి హాజరైన ఫోటో గ్రాఫర్లు



**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం వారు నిర్వహిస్తున్న ఫోటోగ్రఫీ ప్లీనరీ సమావేశానికి నర్సంపేట ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సభ్యులు హాజరైనారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు పడాల మురళీ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా ఫోటోగ్రఫీ ప్లీనరీ సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ అసోసియేషన్ వారు నిర్వహించారని,ఈ సమావేశంలో వివిధ జిల్లాల ఫోటోగ్రాఫర్ల పరిచయాలు మరియు ఫోటోగ్రఫీ రంగం అభివృద్ధి, సమస్యలపై దృష్టి సాధించే విధంగా సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పడాల మురళీ, డివిజన్ ప్రధాన కార్యదర్శి మంద కార్తీక్ గౌడ్, డివిజన్ కోశాధికారి అడపా శ్రీకాంత్, నల్లబెల్లి మండల అధ్యక్షులు గోరంటల వెంకటేశ్వర్లు, మండల కోశాధికారి చుంచు రమేష్ వర్మ, ఖానాపురం మండల గౌరవ అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు కోటి, కమిటీ సభ్యులు వెంకటేష్, గూడూరు మండల అధ్యక్షులు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వెంకట్, కోశాధికారి ప్రభాకర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు రాజు, కమిటీ సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న రైతులను ఆదుకున్న రైతు బాంధవుడు మన సీఎం కేసీఆర్

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



ఆపదలో ఉన్న రైతులను ఆదుకున్న రైతు బాంధవుడు మన సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు చెక్కుల ద్వారా ఆర్థిక సాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కింది.గత సంవత్సరం 2022 జనవరి నెలలో నర్సంపేట నియోజకవర్గంలో ఆకస్మికంగా కురిసిన వడగండ్ల వానకు నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో నష్టపోయిన 737 ఎకరాలకు గాను 754 బాధిత రైతులకు రూ.36 లక్షల విలువైన ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ప్రత్యేక చొరవతో మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందచేసిన సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఈ సందర్భంగా నర్సంపేట రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి, పిఎసిఎస్ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖాధికారులు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, క్లస్టర్లు, పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతి నిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి అబ్బదాసి అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడైన వేణువంక శంకర్ విధి నిర్వాహణలో భాగంగా వాటర్ పంప్‌లైన్ మరమ్మత్తు పనులు చేస్తుండగా ప్రమాదం జరిగి మృతిచెందడం జరిగిందన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేణువంక శంకర్ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కంచ దూడయ్య, గుండె ఐలయ్య, బొక్కల శ్యామ్, కుమార్, కన్నం యాకయ్య పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెక్కులు అందజేత

**నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండలంలోని అలంకానిపేట, రెడ్లవాడ, బొల్లికొండ గ్రామాలలో గత సంవత్సరం 2022లో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టం చెక్కులను శాసన సభ్యులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బాధిత రైతు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, సొసైటి చైర్మన్ మారం రాము, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, జడ్పిటిసి సరోజన మరికిషన్, గ్రామ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, మాజీ సొసైటి చైర్మన్ కుమారి డి.రవీందర్‌రెడ్డి, సూరం రాజిరెడ్డి, గుంటుక సోమయ్య, ఎంపిటిసి కర్పూరపు శ్రీనివాస్, నెక్కొండ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో ముమ్మరంగా మనఊరు మనబడి పనులు

**పూర్తి కావచ్చిన డ్రింకింగ్ వాటర్,హ్యాండ్ వాష్,మేజర్ అండ్ మైనర్ రిపేర్లు,నూతన భవనాలు,భోజన శాలలు, టాయిలెట్స్,ఎలక్ట్రికేషన్,పేయింటింగ్,ప్రహారీ నిర్మాణాలు**



**వెంకటాపూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో మన ఊరు మన బడి పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయి. మండలంలో దాదాపు పనులు పూర్తికావచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యం లో డీఈఓ జి. పాణిని పర్య వేక్షణలో ఏఈ సైదులు ప్రత్యేక శ్రద్ధతో పనులు పూర్తిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు రూ. 7 వేల కోట్లతో పనులు చేసేందుకు సిఎం కేసిఆర్ సంకలి ంచారు. అందులో భాగంగానే వెంకటా పూర్ మండలంలోని పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి పథకంలో మొదటి ఫేజ్‌లో కొన్ని పాఠశాలలను ఎంపిక చేశారు. మండలంలో రూ. 2 కోట్ల 35 లక్షలు వెచ్చించి మొత్తం 5 జడ్పీహెచ్ఎస్, ఎంపీయు ఎస్ 1, ఎంపీపీఎస్ 9 పాఠశాలను మొదటి ఫేజ్‌లో ఎంపిక చేశారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ఎస్ఎంసి కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో డ్రింకింగ్ వాటర్, మేజర్ అండ్ మైనర్ రిపేర్స్, ఎలక్రిఫికేషన్, అడిషనల్ క్లాస్ రూంలు, డైనింగ్ హాల్‌లు, ప్రహారీ గోడల నిర్మాణం, పేంటింగ్ పనులు పూర్తి చేసి, గ్రీన్ చాక్ బోర్డులు, డెస్క్ బెంచీలు అందజేస్తారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలకు డెస్క్ బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డులు అందజేశారు. మండంలోని అన్ని పాఠశాలల్లో దాదాపు పనులు పూర్తి కావచ్చాయి. వెంకటాపూర్ హైస్కూల్, లక్ష్మీదేవి పేట హైస్కూల్, ఎంపీపీఎస్ జవహర్ నగర్, పాపయ్యపల్లె, పాలంపేట, పాపయ్యపల్లె, ఇంచం చెరువు పల్లె, ఎంపీపీ లక్ష్మీదేవిపేట, ఎంపీపీఎస్ బూర్గుపేట, వెంకటా పూర్ పాఠశాలల్లో పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్, జడ్పీహెచ్ఎస్ పాలంపేట, ఎంపీయుపిఎస్ నారా యణ పూర్, లక్ష్మీదేవిపేట జడ్పీ హెచ్ఎస్ పాఠశాలల్లో డైనింగ్ హాల్స్ పనులు కూడా పూర్తి కావ చ్చాయి. ఈజీఎస్ లో జడ్పీ హెచ్ఎస్ వెంకటాపూర్, ఎంపీపీఎస్ వెంకటాపూర్, ఎంపీపీఎస్ పట్వారి పల్లె, ఎంపీపీఎస్ ఇంచంచెరువు పల్లె, ఎంపీయుపీఎస్ నారాయణ పూర్ ఎంపీపీఎస్ బూర్గుపేట, జడ్పీహెచ్ఎస్ నల్లగుంట ప్రహారీ గోడ పనులు, టాయ్‌లెట్స్ పనులు పూర్తి కావచ్చాయి. ప్రస్తుతం పాఠశాలల్లో పేయింటింగ్ పనులు జరుగుతుండగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలు సర్వాంగ సుందరంగా సౌకర్యాలు కల్పించ నున్నాయి.




# ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### -రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

ఆదివాసీ సేన కన్నాయిగూడెం మండలం ముఖ్య నాయకుల సమావేశం గంగుగూడెం గ్రామంలో కన్నాయిగూడెం మండల కన్వీనర్ కోడే లక్ష్మీనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మడి సాయిబాబు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజనేతర వలసలు విపరీతంగా పెరగడంతో ఆదివాసీలు పెద్ద ఎత్తున తమ ప్రాంతాల నుండి తరిమివేయబడుతూ నిర్వాసితులుగా మిగిలిపోతున్నారని, విద్య, వైద్య రంగాలలో అవకాశాలు దక్కడం లేదని అన్నారు. అంతేకాకుండా నేటికి సాంకేతిక విద్య ఆదివాసీ యువతకు అందుబాటులో లేని దుస్థితి ఉన్నదని, ఏజెన్సీ ప్రాంతాల్లో గల ఆసుపత్రులలో వైద్యులు లేక ఖాళీ కుర్చీలు,



వసతులు లేక ఖాళీ బెడ్లు దర్శనమిస్తున్నాయని, ఇప్పటికి ఆదివాసీలకు మెరుగైన వైద్యం అందని ద్రాక్షలా మారిందని అన్నారు. అలాగే నూతనంగా ఇతర 11 కులాలకు ఎస్టీ జాబితాలో కలపడం కుట్ర పూరిత చర్య అని, అటవీ హక్కుల చట్టం 2005 అమలు చేయాల్సిన ప్రభుత్వం, పోడు సాగుచేస్తున్న అమాయక ఆదివాసీలను హరితహారం పేరుతో ఫారెస్టు శాఖతో కుమ్మక్కై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల భూమి, రక్షణ కొరకు తెచ్చిన భూబదలాయింపు నిరోధక చట్టం -1/1959 (1/70),1359 - ఫస్లీ, కోనేరు రంగారావు సిఫార్సులు, పెసా -1996, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాలు నిరోధక చట్టం, నినాదాలుగానే మిగిలిపోయాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ హక్కులు, చట్టాలను రక్షించుకుంటూ, ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించేలా 2023 ఏప్రిల్ 29,30 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా, గుడిహత్నూర్ కేంద్రంగా ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను నిర్వహిం చడం జరుగుతుందని, ఇట్టి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో.కన్వీనర్ వాసం మధుకర్, మండల వివిధ గ్రామాల ముఖ్యనాయకులు వాసం మల్లయ్య, ఆలయం ప్రభాకర్, పూనెం స్వామి, కుర్సం నరేందర్, పూనెం సమ్మయ్య, కోరం బక్కమ్మ, కోరం నాగయ్య, వాసం సాంబశివరావు, పీరీల నగేష్, చిన్న సమ్మయ్య, పాపారావు, పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేత

### -పసరా నార్లాపూర్ రోడ్డు పనితీరుపై నిర్లక్ష్యం

### -ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**



పసర - నార్లాపూర్ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేయడంతో వాహనదారులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురువుతన్నారు. అధికారుల పనితీరుపై నిర్లక్ష్యం వహించడం వలన ఈ పరిస్థితి నెలకొందని వ్యాపారులు వాహనదారులు అంటున్నారు. అధికారులు కంకర వేసి తారు వేయకపోవడం వలన, కంకర రాళ్ళు వచ్చిపోయే వాహనాలు టైర్ల కింద పడి కంకర రాళ్ళు, పాదాచార్యులకు తగిలి ప్రమాదాల గురి అయ్యే అవకాశం ఉందని, అంతేకాకుండా వాహనాలు రాకపోకలు వల్ల రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయడం వలన చుట్టుపక్కల వ్యాపార సముదాయాలు దుమ్ము ధూళితో నిండిపోయి ఇబ్బందికరంగా మారిందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రహదారి పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అనంతరం (ఆర్ అండ్ బీ) (డీ ఈ)ని వివరణ కోరగా మూడు రోజుల్లో పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదల పాలిట వరం

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**



సీఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేదల పాలిట వరంలాంటిదని, ప్రజల ఆరోగ్యం కొరకు రూపొందించిన సీఎంఆర్‌ఎఫ్ పథకం అని, బీఆర్ఎస్ పార్ట మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో లబ్ధిదారుడు సూడి శ్రీనివాసరెడ్డికి రూ.35వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా సూరపనేని సాయికుమార్ మాట్లాడుతూ .. సీఎంఆర్‌ఎప్ పథకం ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అపర సంజీవనిలా నిలుస్తుందని అన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన చికిత్స కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఎల్‌వోసీ అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. కార్పొరేట్ హస్పిటల్స్‌లో వైద్యం చేయించుకుని అట్టి వైద్య ఖర్చుల సహాయం నిమిత్తం ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఈ విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుండి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో కూడా మన ప్రభుత్వమే రావాలని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహానాయక్, మీడియా కన్వీనర్ పృథ్వీరాజ్ ఉట్ల, తొలి మలిదశ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, పసరా ప్రధాన కార్యదర్శి సూడి సతీష్, బండి నాగేశ్వరరావు, డీ.నిరంజన్, ఎన్.మహేష్, సూడి ఇంద్రారెడ్డి, పసుల సమ్మక్క, సుడి సంజీవరెడ్డి, తదితరులు చెక్కును పంపిణీ చేశారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన

### ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్



**ఏటూర్‌నాగారం,ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా చాలీ చాలని వేతనాలతో పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబిషనల్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, అన్ని సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితాలో ll కులాలను కలపడాన్ని ఖండిస్తున్నాం

### -రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయండి

### -మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర



**ఏటూరునాగారంరూరల్, ప్రభాతవార్త :**

ఏటూరునాగారంలోని పొడియం రత్నం నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు జాతీయ ఆదివాసీ అఖిలపక్షం ప్రజాసంఘాల జేఏసీ చందా లింగయ్యదొర ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వచ్చే ఎన్నకలలో గెలుపు కోసం తన స్వార్ధం కోసం ఎస్టీ జాబితాలో మరో 11 కులాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో కల్పిన లంబాడీలతో బాధలు పడుతుంటే ఇప్పుడు ఇంకా 11 మంది తెగలను ఆదివాసీ జాబితాలో కలుపుతూ తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపించారని, ఇది కేవలం కేసిఆర్ స్వార్ధ పూరిత చర్యగా భావిస్తున్నామని, ఈ మేరకు తెలంగాణ మన్య సీమ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ మేధావులు, ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి ఈ నెల 27వ తదేఈన రాష్ట్ర స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నామని, కావున ఆదివాసీందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం నాయులు పొడెం రత్నం, ముద్దబోయిన రవి, అల్లి నాగేశ్వరరావు, గొగ్గల ఆర్కే దొర, వజ్జా మహేష్,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపే ఎజెండా కావాలి

## కష్ట సుఖాలు ఎరుకకే ఆత్మీయ సమ్మేళనం

## అర్హులైన వారికి 1100 దళిత బంధు యూనిట్లు

## మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి

## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
భారతీయ రాష్ట్ర సమితి గెలుపే ప్రతి ఒక్కరి ఎజెండా కావాలని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాలులో ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అధ్యక్షతన మంగళవారం నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆత్మీయ సమ్మేళనం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి, రెడ్‌కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కార్యకర్తల కష్ట సుఖాలు తెలుసుకునేందుకే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రాజధానిలో జరిగే పార్టీ అవిర్భావ దినోత్సవానికి నియోజక వర్గం నుండి సుమారు 3 వేల మంది కార్యకర్తలు తరలి రావాలని ఆమె పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ ఆవిర్భావ దినోత్సవం అనంతరం ప్రతి గ్రామంలో నిర్వహించి కార్యకర్తలు పూర్తి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి వచ్చే 1100 దళిత బంధు యూనిట్లను అర్హులైన ప్రతి దళిత దళిత కార్యకర్తకు ఇవ్వడం తన బాధ్యతని ఆమె అన్నారు. అలాగే అర్హులైన నిరుపేద కార్యకర్తలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని కూడా వర్తింప జేస్తామని మంత్రి తెలిపారు. మిగిలిపోయిన గొర్రెల పంపిణీ కూడా అర్హులైన ప్రతి కార్యకర్తకు అందిస్తామని తెలిపారు. ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ కృషితో ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించి జాతీయ స్థాయిలో నానాజీ దేశముఖ్ సర్వోత్తం పంచాయతీ రాజ్ సతత్ వికాస్ పురస్కార్ ములుగు జిల్లాకు రావడం అభినందనీయమని ఆన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ పల్ల బుచ్చయ్య, జడ్పీ వైస్‌చైర్మన్ బడే నాగజ్యోతి,ములుగు జడ్పీటీసీ సకినాల భవాని పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, బిజెపిలు మహిళలకు చేసిందేమి లేదు

## కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి డా. సీతక్క



**ములుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు మహిళలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన మహిళా కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి మహిళా కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ అధ్యక్షత వహించగా, డా. సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్లుగా రోజురోజుకు మహిళల మీద అఘాయిత్యాలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. సిఎం కేసిఆర్ పాలనను పూర్తిగా గాలికి వదిలేసి, నిత్యం రాజకీయ ఎత్తుగడల మీద కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, వేల ఏండ్లుగా స్త్రీలను దేవతలుగా పూజించే దేశం కానీ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న దాడులను చూస్తుంటే వారి భద్రత ప్రమాదంలో ఉందని, ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలపై రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయని సీతక్క అన్నారు. గడిచిన బిజెపి, బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర ధరలు ఆకాశాన్ని తాకిన పరిస్థితి కాంగ్రెస్ హయాంలో 400 రూపాయల ఉన్న గ్యాస్ సిలిండర్ 1250 రూపాయలకు చేరిందని అన్నారు. అలాగే నిత్యవసర వస్తువులైన నూనె, పప్పు, ఉప్పు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత సాధ్యమని మహిళలందరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆమె కోరారు. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, ప్రతి పేదవాడికి రూ. 5 లక్షలతో ఇండ్లు కట్టిస్తామని, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్ర మౌళి, బండి శ్రీనివాస్, నల్లెల భరత్ కుమార్, రాసు పూత్ సీతారాం నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్పలో ప్రపంచ వారసత్వ దినోత్సవ జోష్

## హాజరైన మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే సీతక్క, పొదెం వీరయ్య, మేయర్ సుధారాణి, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, తెలంగాణ జలవనరుల కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు

## బలగం సినిమా టీం, మ్యూజిక్ డైరెక్టర్ శివమణి

## దినోత్సవం ఏర్పాట్లలో ములుగు జిల్లా కలెక్టర్ భేష్

**ములుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రసిద్ధి గాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని శిల్పం, వర్ణం, కృష్ణం అనే పేరుతో చేపట్టిన కార్యక్రమం ఈ ప్రాంత ప్రజల్లోనే కాకుండా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల్లో జోష్ నింపింది. ప్రపంచ వారసత్వ దినోత్సవానికి మంత్రులు శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు సీతక్క, పొదెం వీరయ్య, మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావులు హాజరయ్యారు. అశేష శిల్ప కళా సంపదకు నిలయమైన రామప్ప దేవాలయానికి గత ఏడాది యునెస్కో గుర్తింపు రావడంతో ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం రామప్పలో టూరిజం శాఖ, పురావస్తు శాఖల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య పర్యవేక్షణలో సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. రామప్ప దేవాలయం ఆవరణలో వివిధ రకాల స్టాల్స్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. దీనితో ఉదయం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు సాయంత్రం 5 గంటల నుండి ఈ ప్రాంతం నుండే గాక రాష్ట్రం నుండి వివిధ ప్రదేశాల నుండి ప్రజలు రావడంతో రామప్ప అంతా జనమయమైంది. మ్యూజిక్ డైరెక్టర్ శివమణి వాయిద్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బలగం సినిమా టీం వేణు, రచ్చ రవితో పాటు పలువురు నటీనటులు వేదిక పైకి వచ్చి సినిమా గురించి, ప్రజలు ఆదరణ గురించి మాట్లాడారు. ప్రపంచ వారసత్వ దినత్సోవం సందర్భంగా స్థానికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసి చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా మంది తరలివచ్చే ప్రజలకు సౌకర్యం కల్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం కృతార్థులయ్యారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య పర్యవేక్షణలో పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ పారిశుద్ధ చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం కార్యక్రమానికి వచ్చిన వీఐపీలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు.





# రంజాన్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ముస్లీం సోదరులకు రంజాన్ కానుకలను ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగను నిర్వహించుకోవాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపడుతున్నారన్నారు. పేదల కోసం నిరంతరం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని మైనార్టీ వర్గాలకు విద్య, ఉపాది రంగాల్లో వెనుకబాటుకు గురి కాకుండా సీఎం కేసీఆర్ వారిని ప్రోత్సహిస్తున్నట్లు గుర్తు చేశారు. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు క్యాంపులను తనిఖీచేసిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా వైద్యసిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం జనగామ మండలం పసరమడ్ల, నర్మెట మండలం హన్మంతాపూర్ గ్రామాల్లో జరుగుతున్న కంటివెలుగుల క్యాంపులను ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమం జిల్లాలో ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు ప్రతీ ఇంటికి వెళ్లి వైద్యపరీక్షలకు రానివారి వివరాలను సేకరించి వైద్యపరీక్షలు నిర్వహించుకునేలా ఏఎన్ఎం, ఆశ, మల్టీపర్సప్ హెల్త్ వర్కర్స్ పూర్తిస్థాయి ప్రచారం నిర్వహించాలని కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం మండలపరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పిల్లల భోజనవసతి, సిబ్బంది హాజరు వివరాలు సంబంధిత ప్రధానోపాధ్యాయున్ని అడిగి తెలుసుకున్నారు. విధులపట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిని మందలించారు. హన్మంతాపూర్ గ్రామంలో బృహత్‌పల్లెప్రకృతి వనాన్ని సందర్శించి డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను పెంచాలని పూలు, పండ్ల మొక్కలను సంరక్షించాలని అన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనం స్థలాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌గౌడ్, డాక్టర్ ఆశాజ్యోతి, డాక్టర్ శ్రావణి, మెడికల్ ఆఫీసర్ ఝాన్సీ ఉన్నారు.



# ఆడపిల్ల పెళ్లి భారం కావద్దని పథకాలు ఏర్పాటు

## రాష్ట్ర అభివృద్ధి ఓర్వలేక ప్రతిపక్షాల అడ్డంకులు
## ఎమ్మెల్యే సతీష్ బాబు, జెడ్పి చైర్మన్ సుధీర్ కుమార్



**భీమదేవరపల్లి, ప్రభాతవార్త ఎప్రిల్ 18:**
తెలంగాణలో ఆడపిల్ల పెళ్లి బారం కావద్దని కళ్యాణ లక్ష్మి పథకం రాష్ట్ర ప్రభాత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే సతీష్ అన్నారు. మండల కేంద్రలో ఎమామర్వో హరికిషన్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సతీష్ జెడ్పి చైర్మన్ సుధీర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కెసిఆర్ కంకణబద్ధుడై ఉంటే ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేక అడ్డంకులు పెడుతున్నారని అన్నారు. మండలంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి 2000 మంది పథకం లబ్ధిరులకు 12 కోట్ల 85 లక్షలు ఇప్పటివరకు అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో పంపిణీ చేయని పథకం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈ పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం 17 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీష్ ఫండ్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి ఎంపీడివో హెల్ భాస్కర్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఫరీఫ్ ఉద్దీన్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాహేందర్, కెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాదనలో ఉద్యోగ సంఘాలు కీలక భూమిక పోషించాయి

## స్వలాభం లేకుండా ఉద్యమాలు చేసింది ఉద్యోగ సంఘాలే
## రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగ సంఘాలకు దక్కింది ప్రత్యేక గుర్తింపు మాత్రమే
## టిజివో ఉమ్మడి వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశంలో వక్తలు



**వరంగల్, ప్రభాతవార్త ఎప్రిల్ 18:**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎ.జగన్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు యువజన సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు డా.వి శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, దాస్యం వినయ్ బాస్కర్, శ్రీమతి గుండు సధారాణి, సుందర్ రాజ్ యాదవ్, గెల్లు శ్రీనివాస్‌లు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ సంఘాలు కీలక భూమిక పోషించాయిని స్వలాభం లేకుండా ఉద్యమాలు చేసింది ఉద్యోగ సంఘాలే నని అన్నారు. రాష్ట్ర ఏర్పడ్డాక ఉద్యోగ సంఘాలకు దక్కింది ప్రత్యేక గుర్తింపు మాత్రమే మిగిలిందని వారికి ఉండే కష్టాలు వారికి ఉన్నాయని అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి వారి డిమాండ్లను పరిష్కరించే మార్గాన్ని చూపిస్థామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**త్యాగాలు మరవలేనివి:**
తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు వారి ప్రాణాలను ఉద్యోగాలను ఫనంగా పెట్టి చేసిన త్యాగాలు మరవలేనివని అన్నారు.

పవంబర్ 30 నుండి డిసెంబర్9, 2009 లో తెలంగాణ ఉద్యోగుల ఉద్యమ చరిత్రలో మొదటి సారిగా పెన్ డౌన్‌లో రాష్ట్ర స్థాయిలో ఉద్యోగులు పాల్గొన్నారని అన్నారు. డిసెంబర్ 24, 2009న ఇతర ప్రజా సంఘాలతో ఉద్యోగ సంఘాలతో మమేకమై తెలంగాణ జెఎసి ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించి శ్రీనివాస్ యాదవ్ టిజెఎసి సెక్రెటరీ జనరల్‌గా నియవితులయ్యారని గుర్తు చేశారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ట్యాంక్ బండ్‌పై మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, అప్పటి ప్రభుత్వం ఎన్నిరకాల వత్తిల్లకు గురి చేసినా, ఉద్యోగాలు సైతం ఫణంగా పెట్టి ఉద్యమాలు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో వాసు చంద్ర, మురళీధర్ రెడ్డి, రాజేశ్ కుమార్, జశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు శామ్యేల్, సంజీవ రెడ్డి, రాజ్ కుమార్, ఫణి కుమార్, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, టిఎన్‌జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మేన శ్రీను, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కేంద్రం సందర్శన, మహిళ భవన నిర్మాణ స్థల పరిశీలన



**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ నడికూడ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సందర్శించి మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకే కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసి మందులు అందించడం జరుగుతుందని ఇప్పటి వరకు గ్రామంలో 600 మందికి పైగా పరీక్షలు చేసుకున్నారని 200 మందికి పైగా కళ్ళద్దాలు అందజేయడం జరిగిందన్నారు. మరి కొందరికి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. అదేవిదంగా గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న మహిళా భవన నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించి గ్రామస్తులకు, అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అదికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయండి



**హసన్ పర్తి, ప్రభాతవార్త ఎప్రిల్ 18:**
కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఉద్దేశంతో ఎర్రటెండను లెక్క చేయకుండా పాదయాత్ర చేస్తున్న బట్టి విక్రమార్క పాదయాత్రను వర్తన్నపేట నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేమాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ పిలుపునిచ్చాడు. ఎర్రగట్టు గుట్ట దేవస్థానం కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 22వ హసన్ పర్తి మండలంలో నీ ఎల్లాపూర్ గ్రామ సమీపంలో నియోజకవర్గంలోకి ప్రవేసిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలకాలని కోరారు. హసన్ పర్తి బస్టాండ్ నుండి ర్యాలీ యూనివర్సిటి వరకు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# డాక్టర్.గడల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపిన టి.ఎన్.జి.వొస్ నాయకులు



**వరంగల్, ప్రభాతవార్త ఎప్రిల్ 18:**
ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో ఇటీవల సీనియర్ అసిస్టెంట్ నుండి సూపరిండెంట్‌గా పదోన్నతులు కల్పించినందుకు ఆ శాఖ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ను మంగళవారం వరంగల్ జిల్లా టి.ఎన్.జి.వొస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో టి.ఎన్.జి.వొస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్‌తో కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రామ్ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి పాదోన్నతులు కల్పించిన విషయంలో కీలక పాత్ర పోసించిన డాక్టర్.గడల శ్రీనివాసరావుకు రుణపడి ఉంటామని అన్నారు. ఇంకనూ కింది స్థాయి ఉద్యోగులు కొన్నేళ్లుగా పాదోన్నతి కోసం ఎదురు చూస్తున్నారని రెండవ దఫాలో అర్హులైన వారకీ అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. పాదోన్నతులు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి టి.ఎన్.జి.వొస్ రాష్ట్ర జిల్లా నాయకుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.వొస్ జిల్లా కార్యదర్శి గాజ వేణుగోపాల్. మెడికల్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి యూనిట్ అధ్యక్షులు ప్రభాకర్, ఉదయ్, సుదర్శన్, పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో గురుపట్టాభిషేక మహోత్సవము



**ఎల్కతుర్తిలో, ప్రభాతవార్త ఎప్రిల్ 18:**
మండల కేంద్రలో కారుణ్య మాత చర్చిలో ఓరుగల్లు పీఠాధిపతులు ఖమ్మం పాలనా దికారులు మహా ఘన శ్రీడా ఉడుముల భాల పర్యవేక్షణ రేవరెన్ ఫా: మాచర్ల నవీన్ కుమార్ అధ్వర్యంలో నమిండ్ల నరేష్‌కు గురు పట్టాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పీఠధిపతులు ఉడుముల బాల, ఫాదర్ మాచర్ల నవీన్ కుమార్ క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ నమిండ్ల నరేష్ 14 ఏండ్లు క్రైస్తవ విశ్వాసులుగా ఉండి ట్రైనింగ్‌లో సక్సెస్ అయ్యారని దేవుడు తోడు ఉండాలని దేవుని అశ్రీవాధలు పుష్కలంగా ఉంటాయని అన్నారు అనంతరం గురుపట్టాభిషేక వస్త్ర ధారణ పూజ సామగ్రి నరేష్ కు అందచేసారు. సిపిలియా గాయక బృందం ధర్మ సాగర్ సంఘితం కిట్టు బృందం తో గీతాలాపన చేసి క్రైస్తవ విశ్వాసులకు గేయాలను అందించారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల కన్వీనర్ గా నక్క రవీందర్ యాదవ్

**హసన్ పర్తి, ప్రభాతవార్త ఎప్రిల్ 18:**
హసన్ పర్తి మండలంలోని ముచ్చర్ల గామానికి చెందిన నక్క రవీందర్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ కన్వీనర్ గా నియమించినట్లు నియోజకవర్గం ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తునని రవీందర్ యాదవ్ తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు

**- అనుమతులు తీసుకుని భవనాలు నిర్మించుకోవాలి**

**- జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్,ఆర్డీవో మధుమోహన్**



**జనగామ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాల అనుమతులు తీసుకొని అనుమతులకు లోబడని నిర్మాణాలు కట్టడాలను మంగళవారం జనగామ పట్టణంలోని సూర్యాపేట రోడ్డు గార్లకుంట, సిద్దిపేట రోడ్డు కోర్టు వెనుకాల కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ ఆస్పత్రి ముందు నిర్మాణంలో ఉన్న భవనాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు, అనుమతులు తీసుకుని అనుమతులకు లోబడ కుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుని కూల్చివేతలు చేస్తామన్నారు.

**- అనుమతిపొందిన పత్రిలను విధిగా ప్రదర్శించాలి..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఇప్పటికే పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన కూల్చివేతల్లో జిల్లాటాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్,జిల్లా కమిటీ సభ్యులు ఏసీపీ దేవేందర్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి వీరస్వామి, అగ్నిమాపక అధికారి మధుకర్, ఆర్ అండ్‌బి డీఈ అశోక్‌కుమార్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి



**లింగాలఘణపురం, ఏప్రిల్ 18 భ్రాతవార్త** :లింగాలఘణపురం మండలంలో భీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు,జడ్పీటీసీ గుడివంశీధర్ రెడ్డి మంగళవారం పర్యటించి ఈసందర్భంగా పలువురిని పరామర్శించి ఆర్థికసాయం అంద చేశారు. నెల్లుట్ల గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు కాల్వ ఆంజనేయులు మరణించగా ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అదే గ్రామంలో బొట్ల అంజనేయులు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అలాగే కొత్తపల్లి గ్రామంలో భీఆర్ఎస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిళ్లపురంయాదగిరి తండ్రి మల్లయ్య మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి రూ.5వేలు ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంశీధర్‌తోపాటు నియోజకవర్గ వర్కింగ్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సీనియర్ నాయకులు బోయిని రాజు, కొత్తకొండ గోవర్ధన్, తుంగ నాగరాజు, కాటంకుమార్ స్వామి, ఋషిగంపల ఆంజనేయులు, గండి శ్రీనివాస్, గోపాలదాసు ఉపేందర్, గాదెపాక విష్ణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ఎల్‌ఓసీలు అందజేసిన ఎమ్మెల్సీ కడియం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలం లోని పలుగ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంసహాయ నిధి నుంచి ఎల్‌ఓసీ మంజూరు పత్రాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం అంద చేశారు. మండలంలోని సముద్రాల గ్రామానికిచెందిన తోటకూరి సునీతకు నిమ్స్ హాస్పటల్‌లో వైద్యఖర్చుల నిమిత్తం రూ.2.50లక్షలు, అదేవిధంగా దీకొండ ఉమకు 2.50లక్షలు,బాస్కుల విన్సిప్రియకు రూ.2.50లక్షల విలువైన ఓల్‌ఓసీ మంజూరు పత్రాలు ఎమ్మెల్సీ అందచేశారు. ఈసందర్భంగాకడియం శ్రీహరి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధినుంచి ఆర్థికసాయం అందించడం జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్నవారికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వారి పరిస్థితి సీఎం దృష్టికి తీసుకెళ్లి సీఎం కేసీఆర్ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ తాటికొండ కుమారస్వామి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ నిర్మాణానికి ఇందిర విరాళం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధి లోని రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయ నిర్మాణం కోసం టీపీసీసీ కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర రూ.10వేలు విరాళం అందచేశారు. కార్యక్రమంలో రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్,మండల ఉపాధ్యక్షులు గుగులోతు కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్‌యాదవ్, సర్పంచ్ గ్రామ కమిటీ అధ్యక్షులు భిక్షపతి, సోమిరెడ్డి, రామగోని శ్రీను, రాములు, నర్సిరెడ్డి, బైరగోని సిద్దులు, నలుగురి భాస్కర్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**కొడకండ్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో రజకసంఘం అధ్యక్షుడు సట్టు సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్, జిల్లా నాయకులు లొంక ఐలయ్య మూడవ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రజక వృత్తిదారుల సంఘం ఏర్పడి 23ఏళ్లు గడిచిందని, ఎన్నోపోరాటాలు అనేక ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించడం జరిగిందని, మూడవ రాష్ట్ర మహాభ వీరాని ఐలమ్మ ఉద్యమించిన గడ్డలో జరగడం ఈమహాసభలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. మహాసభలో పలు తీర్మానాలు చేయనున్నట్లు వాటిసాధనకోసం భవిష్యత్‌లో ఉద్యమాలుజరిపి రజకుల హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈనెల 29,30వ తేదీలలో జిల్లాకేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో జరిగే మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రజకసంఘం మండల ప్రధాన కార్యదర్శి దూదిగాని నాగరాజు, జిల్లా నాయకులు దూదిగానిలింగయ్య, తాడూరి రాములు, మోడపల్లి సోమన్న, రాపోలు రాములు, కొండ్రాతి ఉపేందర్, రెడ్డిరాజుల గురువయ్య,కాంబోజి ధర్మయ్య పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనకు లక్ష విరాళం

**దేవరుప్పుల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏల సోమసుందర్ దేవరుప్పుల గ్రామంలోనిర్మించే బొడ్రాయి ప్రతిష్టాపనకు ఒకలక్షరూపాయల విరాళం అందచేశారు. ఈసందర్భంగా సోమసుందర్ మమాట్లాడుతూ గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపనకు ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఇలాంటి అవకాశం తనకు ఇచ్చినందుకు చాలా సంతోషదాయకం అన్నారు. అనంతరం లక్షరూపాయల నగదును గ్రామ నాయకులకు అందచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్,జిల్లా గ్రంథాల డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి,పురోహితులు ఉప్పు రమేష్‌శర్మ, మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ,బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**



## దొడ్డికొమురయ్య విగ్రహ ఏర్పాటుకు వినతి



**జనగామ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** దొడ్డికొమురయ్య విగ్రహాన్ని జనగామ పట్టణంలో ఏర్పాటు చేయడానికి స్థల సేకరణకు జనగామ చౌరస్తా లేదా కురుమవాడలోని గాంధీ విగ్రహం ఎదురుగా స్థలం కేటాయించాలని మున్సిపల్ తీర్మాణం గురించి మంగళవారం మున్సిపల్ కమిషనర్ రజితకు, చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్యలకు కురుమసంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దొడ్డికొమురయ్య జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. రైతాంగసాయుధ పోరాట యోధుడు దొడ్డికొమురయ్య విగ్రహాన్ని ఆయన పోరాట పటిమకు చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినితెలియ చేయడానికి జనగామ ప్టనంలో విగ్రహ స్థాపనకు స్థలం కేటాయింపు చేయాలని మున్సిపల్ ఎజెండాలో ఈ అంశం చేర్చి తీర్మానం చేయాలని కోరారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు మాజీఅధ్యక్షులు ఆలేటి సిద్దిరాములు,కురుమ సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు ఆలేటి రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి జాయ మల్లేశ్, మోటె శ్రీనివాస్, నోముల సోమయ్య, బీరప్ప, దేవరసత్యనారాయణ, కర్ర రాములు, సంపత్, బండి శ్రీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ఎల్ పంపిణీ



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని తాటికొండ రామాలయం దగ్గర గ్రామ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీ లకు ఓఆర్ఎస్ ఎల్‌ను మంగళ వారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ లుమండుతున్న నేపథ్యంలో ఉపాధికూలీలకు నీడకొరకు టెంట్‌వేయాలని ఉపాధిహామీ అధికారులకు సూచించారు. అదేవిధంగా ఉపాధికూలీల సంఖ్యపెంచాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు బర్మా రాజయ్య, పంచాయతీ సెక్రటరీ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ తాటికొండ రేణుక, సీనియర్ మేట్ మధుబాబు, ఏఎన్ఎం ఎలీషా, ఆశ కార్యకర్తలు జ్యోతి, ఉపాధిహామీ కూలీలు, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

## మా బతుకుల్లో వెలుగులు నింపండిసారూ..

**- కరెంటుబిల్లులు కొట్టే కార్మికుల ఆవేదన**

**జఫర్‌గడ్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర పరిధిలో సుమారు మూడువేల పైగా నెలనెలామీటర్ రీడింగ్ తీసే స్పాట్‌బిల్‌రీడర్ కార్మికులు దశాబ్దాల నుంచి ఎండనక వాననక రెక్కలుముక్కలు చేసుకుని కష్టపడుతున్నా ప్రభుత్వం తమను గుర్తించాలని వారు వేడుకుంటున్నారు. కార్మికులకు యాజమాన్యం ఆర్టిజన్లుగా గుర్తిస్తారని చిన్న ఆశ కానీ ఇప్పటివరకు వీళ్లను గుర్తించి వీళ్లనూ ఆదుకున్న వారు లేరని, నిన్న మొన్న వచ్చిన సబ్‌స్టేషన్ ఆపరేటర్లను ఆర్టిజన్లుగా గుర్తించి హోదా ఇచ్చారని మరి ఎప్పటినుంచో డిపార్ట్‌మెంట్‌ను నమ్ముకుని బతుకున్న వీళ్లేం పాపం చేశారని, నెలమొదటివారంనుంచి గడపగడపకు తిరుగుతు వినియోగదారుల చివాట్లు తింటూ కష్టపడి పనిచేసినా వీరికి వచ్చేది పీస్ రేట్ ప్రకారం బిల్లుకు రూపాయిమాత్రమే. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా ఈరోజుల్లో ఇది ఏమాత్రం సరిపోదని, నియమించి వాళ్ల కుటుంబాల్లో వెలుగులు నింపాలని స్పాట్‌బిల్ రీడర్ కార్మికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలు అందించాలి

**దేవరుప్పుల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలుఅందించాలని మీసేవా జిల్లా మేనేజర్ దుర్గారావు అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం,సింగరాజుపల్లి మీసేవా కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మీ సేవలుపనిచేయాలన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు.నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట, నర్సంపేట, ఖానాపురం మండలాలకు చెందిన అర్హులైన 67 మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ మరియు ముస్లిం మైనారిటీ మహిళలకు రూ.67 లక్షల,7 వేల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు సంబంధించి అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా వారి సాధికారత కోసం కృషి చేస్తూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను కూడా తీసుకురావడం జరిగిందన్నారు.నేడు రంజాన్ పండుగను



పురస్కరించుకుని చెన్నారావుపేట, ఖానాపురం, నర్సంపేట, మండలాలకు చెందిన 67 మంది మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం క్యాంపు కార్యాలయం నందు పంపిణీ చేశారు.కళ్యాణలక్ష్మి పథకంలో పెళ్లి కూతురు యొక్క తల్లినే లబ్ధిదారులుగా చేర్చుతూ వారికి ప్రాధాన్యత కల్పిస్తూ, తల్లి పేరు పైనే చెక్కు వచ్చే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.పేదింటి తల్లిదండ్రులకు బిడ్డల వివాహం భారం కాకూడదని తలపెట్టిన ఈ బృహత్తర పథకం ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక వెసులు బాటును కల్పించిందని తెలిపారు. వివాహం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధించిన డాక్యుమెంట్స్ ను జతపరిచి మీ సేవా ద్వారా కళ్యాణలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు లబ్ధిదారులకు సహకరించి వారు పథకం కొరకు దరఖాస్తు చేసుకునే విధంగా వారికి సూచనలు, సలహాలు చేయ్యాలని ఈ సందర్భంగా సూచించారు.చెక్కు రూపంలో లబ్ధిదారులు పొందుతున్న నగదును వృధా చేయకుండా సరైన క్రమంలో ఉపయోగించుకోవాలని లబ్ధిదారులను కోరారు. అనంతరం ముస్లిం మైనారిటీ మహిళలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు, తహసీల్దార్లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట మార్కెట్లో జరిగే దోపిడిని అరికట్టాలి

నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు మార్కెట్లోకి తీసుకు వస్తే ధాన్యం కాంటాల వద్ద తరుగు పేరిట ఒక్కొక్క మొక్క జొన్న బస్తా నుండి 10 కేజీల చొప్పున తీసుకుంటూ రైతులను నిలువుగా దోచుకుంటు న్నారని సిపిఐఎంఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు కత్తుల కొమురయ్యలు ఆగ్రహం వ్యక్త చేశారు.మంగళ వారం నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో తరుగు పేరిట మార్కెట్లో జరిగే దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ రైతులతో ధర్నా నిర్వహించి,డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మార్కెట్ సూపర్వైజర్ జ్యోతి ప్రకాష్కి ఇవ్వడం జరిగింది.అనంతరం చిర్ర సూరి, కత్తుల కొమురయ్యలు మాట్లాడుతూ నెక్కొండ వ్యవసాయ మార్కెట్కు రైతులు పండించిన మొక్కజొన్న పంటలను అమ్ముదానికి తీసుకువస్తుంటే,తరుగు పేరిట పది కిలోల పంటను తీసుకోవడం చాలా అన్యాయమైనది. దీనిపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారు లు,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎలాంటి తరుగు లేకుండా రైతులు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.మార్కెట్లో తరుగు పేరిట రైతుల పంటను దోచుకుంటున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేకపోతే పెద్ద ఎత్తున



ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నెక్కొండ -చెన్నారావుపేట మండలాల సంయుక్త కమిటీ కార్యదర్శి అద్దూరి రాజు, దాసరి వెంకటయ్య, బానోతులాల్, మంగమ్మ, బోడ బాలు, బానోతు దార్య, భూక్య జ్యోతి, దాసరి వెంకటమ్మ, బోడ రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

– మండల నోడల్ ఆఫీసర్ ఉగ్రాత్రి సృజన్‌తేజా



చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో రోజు రోజుకు విద్యార్థుల సంఖ్యను పెంచిన నిరక్షరాస్యతను నిర్మూ లించి విద్యాభివృద్ధి దోహద పడాలని మండల నోడల్ ఆఫీసర్ ఉగ్రాత్రి సృజన్‌తేజా అన్నారు. మంగళవారం మండలంలోని ఖాదర్‌పేట ప్రాథమిక పాఠశాల హైస్కూల్, పాపయ్యపేట, ప్రాథమిక పాఠశాల, అమృతండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో మన ఊరు మన బడి అభివృద్ధి పనులను పూర్తిగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఖాదర్‌పేట ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పాఠశాలలో ప్రారంభి ఒచడానికి సిద్ధం అయినది. మిగిలిన పాఠశాలలో పనులు జరుగుతు న్నాయి. అలాగే ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును అలాగే పాఠశాలలో రాస్తున్న తీరును అలాగే పాఠశాలలో ఉపాధ్యా యులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, మన ఊరు మన బడి అభివృద్ధి పనుల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు చంద్రకళ, కట్టస్వామి, కుమారస్వామి, కిరణ్‌కుమార్, ఉమాశంకర్, వెంకటేశ్వర్లు, శ్యామ్, సుందర్, వెంకన్న, సీఆర్పి సంపత్, ఎస్ఎంసీ చైర్మన్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకల పంపిణి

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను మంగళవారం పంపిణి చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వచ్చినటువంటి కానుకలను మజీద్ మహ్మదీయ కమిటీ బాధ్యుడు ఎండి. అయ్యూం, వారికి అందించారు. ఈ కార్యక్రమంలో యాకుబ్‌పాషా, బషీర్, వలీ, జాను, ఖరీం, హైదర్ పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం

దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మంగళవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళలు తులుచుకుంటే ఏ పనినైనా సాధించవచ్చన్నారు. క్రీడలతో స్నేహ భావం వస్తుందన్నారు. ఆటలు భవిష్యత్తులో మంచి మార్గాలను చూపిస్తుందన్నారు. అనంతరం కబడ్డీ, కోకో, ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మండలంలోని గుడ్డెల్లులపల్లి గ్రామానికి చెందిన కొత్తపెల్లి చంద్రయ్య గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి ప్రార్థీవ దేహానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మైసంపల్లి గ్రామానికి చెందిన ఇటుకాల సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, తోకల నర్సింహారెడ్డి, ఊరటి మైపాల్‌రెడ్డి, ఏపిఎం రాజ్‌కుమార్, రేపూరి సురేందర్‌రెడ్డి, బండి జగన్నథం, ముదురకోల కృష్ణ, సిసిలు శ్రీలత, పద్మ, బాబు, సమాఖ్య అధ్యక్షురాలు లలిత, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, శంకేషి కమలాకర్, తోటకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఇందిర

రఘునాథపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

మండలంలోని కోమల్ల గ్రామంలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మేకల నరేందర్ పెద్దమ్మ మేకల ఎల్లమ్మ మరణించగా విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర గ్రామానికి చేరుకుని ఆమె భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందిరతోపాటు కాంగ్రెస్‌పార్టీ జిల్లాఉపాధ్యక్షుడు జగదీష్‌రెడ్డి,మండల అధ్యక్షులు కోళ్లరవి, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గుగులోతు కొమురెల్లి, కోమల్ల గ్రామశాఖ అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## ఓటుబ్యాంక్‌గా మిగిలిపోతున్న నాయీబ్రాహ్మణులు

జనగామ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



నాయీబ్రాహ్మణులను ఓట్లువేసే యంత్రాలుగా చూడటంతప్ప వారిని గుర్తించడం లేదని నాయీబ్రాహ్మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనగామ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జిల్లెల్ల గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయీబ్రాహ్మణులు మాట్లాడుతూ తమను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఓటుబ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని, నాయీబ్రాహ్మణులు గుర్తింపుకు నోచుకోవడం లేదని, వారిసొసైటీలకు ఇంతవరకు రుణాలు మంజూరు చేయలేదన్నారు. ఫెడరేషన్ పాలకమండలిని కూడా ఏర్పాటు చేయలేదని వారు ఈసందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో సెలూన్లు అన్ని ఉద్యమకార్యాలయాలుగా ఉద్యమ భావజాల వ్యాప్తికి పనిచేశాయని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ బీసీలలో అట్టడుగు సామాజిక వర్గానికి న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్,జిల్లా కోశాధికారి అరిగెల శ్రీరాములు, జిల్లా నాయకులు లింగాల సత్యనారాయణ, కల్వగూరి ప్రభాకర్, వేణు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



డివిజన్‌కేంద్రానికి చెందిన రాజరాజేశ్వరి సంఘ సభ్యులు గట్టురాజు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా మంగళవారం సంఘ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, కోశాధికారి ఎంపీటీసీ గన్ను నర్సింహులు,కార్యదర్శి గట్టు బాబు, సహాయ కోశాధికారి గట్టు రమేష్, మాజీఎంపీటీసీ గోనెల ఉపేందర్ మృతుడు రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి 40వేలరూపాయలు ఆర్థికసాయం అందజేశారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

రఘునాథపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



రంజాన్ పండుగ మతసామర స్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లింలకు రాష్ట్రప్రభుత్వం అందించే దుస్తుల పంపిణీ, ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక మదీనా మజీద్‌లో మంగళవారం మండల స్థాయికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ పేద ముస్లింలకు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మైనార్టీ సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్, ఎంపీడీవో హాషీం, సొసైటీ అధ్యక్షులు ఎస్‌కె.భషీరుద్దీన్, కార్యదర్శి రఫీ, భాషుమియా, సాదిక్‌అలీ, యూసుఫ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ విజయ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వికలాంగులు బస్‌పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

వికలాంగులు ఆర్టీసీ వారు అందించే బస్‌పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు.నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీమతి విజయ మాధురి సహకారంతో బస్‌పాస్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది 50 శాతం రాయితీతో కూడిన సురక్షితమైన ప్రయాణం చేయవచ్చు అని కావున వికలాంగులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ రిలేషన్ కో ఆర్డినేటర్ దేవేందర్, బస్‌పాస్ కో ఆర్డినేటర్‌లు సోమమాధవ్, బొమ్మెర కిరణ్, బూర ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ రామేషం, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

# బాల కార్మికులను పనిలో పెడితే చర్యలు తప్పవు

## -చెల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సునీల్

*చిట్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

బాలలు పనిలో కాదు బడిలో ఉండాలని బాల కార్మికులను పనిలో పెడితే చర్యలు తప్పవని చెల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సునిల్ అన్నారు. మంగళవారం బాలల హక్కుల రక్షణ సమస్యల పరిష్కారం పై చైల్డ్ లైన్ మండల ఇంచార్జీ భాస్కర్ ఆధ్వర్యంలో జడల్‌పేట గ్రామ పంచాయితీ శివారు భీష్మ నగర్ గ్రామంలో మండల స్టేక్ హోల్డర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సునిల్ హాజరై మాట్లాడారు. మండలంలో బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బడి మానేసిన బాలలు, వీధి బాలలు, అనాధ బాలలు, నిరాధారణకు గురైన బాలల సమాచారాన్ని చైల్డ్ హెల్ప్1098 కి సమాచార ం అందిచాలని గ్రామాల్లో బాల్య వివాహాలు



అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా బాలల హక్కుల రక్షణలో చైల్డ్ లైన్ 24 గంటల పని చేస్తున్నదన్నారు. బాలల సమస్యలు లేని మండలంగా చిట్యాల మండాలాన్ని తీర్చిదిద్ద దానికి సహకరించాలని సునీల్ కోరారు. ఈ కార్యక్రమంలో జడల్‌పేట గ్రామ పంచాయితీలోని భీష్మనగర్ గ్రామ పంచాయితీ రత్నాకర్‌రెడ్డి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి మానస చైల్డ్ టీమ్ మెంబర్ ప్రవీన్ కుమార్, అంగన్‌వ్వాడి టిచర్స్ ఆశ తదితరులు పాల్గోన్నారు.

# నీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు చర్యలు చేపట్టండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## ప్రధాన పైపులైన్ సంబంధ స్లుయిస్ వాల్వ్‌లను పరిశీలించిన మేయర్

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

గ్రేటర్ వరంగల్ మహానగరంలో నీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని 13 నీటి రిజర్వాయర్‌లకు నీటి సరఫరా జరిగే ధర్మసాగర్ నుంచి వచ్చే 60 ఎంఎల్‌డి ప్రధాన పైప్‌లైన్‌లపై గల స్లుయిస్ వాల్వ్‌లను బట్టుపల్లి క్రాసింగ్ అమ్మవారిపేట సమీపంలో పెరుకవాడ పూల రంగయ్య జంక్షన్ వద్ద మేయర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నీటి



సరఫరాలో నిర్లక్ష్యం లేకుండా చిత్తశుద్ధితో పని చేయాలని, కరీంబాద్, సుభాష్‌నగర్ ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల పరిధిలో మంచి నీటి సరఫరా జరగడం లేదని ఆ ప్రాంత వాసులు ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అండర్ రైల్వే జోన్ పరిధిలో ప్రాంతంలో గతంలో ప్రతి రోజు నీటి సరఫరా జరిగేదని, ప్రతి రోజు ధర్మసాగర్ ప్రధాన పైప్లేన్ నుండి 60 ఎంఎల్‌డి నీటి సరఫరా జరుగుతున్నప్పటికి ఆపరేటింగ్ నిర్వాహణ లోపం వల్ల అండర్ రైల్వే జోన్ పరిధిలో గల వాటర్ ట్యాంకులు సక్రమంగా నింపలేక పోవడం వల్ల ప్రతి రోజు సరఫరా జరగడం లేదని వాల్వే ఆపరేటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ట్యాంకులు నింపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రకాళి బండ్ సమీపంలో గల గాత్రి మాత ఆలయ సమీపంలో గల నీటి రిజర్వాయర్‌లకు గతంలో మాదిరిగా దేశాయిపేట ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ నుంచి నీటి సరఫరా జరిగేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈలు సంతోష్‌బాబు, నరేందర్, రవి, కిరణ్, ఏఈలు వెంకటేశ్వర్లు, మోజామిల్, హబీబ్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు లైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి ఆధ్వర్యంలో జిల్లా శ్రేణులు చలో హైదరాబాద్

## నిరుద్యోగులకు మద్దతుగా బీఎస్పీ పార్టీ

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర 30లక్షల మంది నిరుద్యోగులకు మద్దతుగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిఎస్‌పి పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నాయకులు, హైదరాబాద్‌లో గల ఇందిరా పార్క్‌కు హాజరైన తెలంగాణలో గల 30 లక్షల నిరుద్యోగుల కోసం వారికి న్యాయం జరిగే వారకు బీఎస్‌పి పార్టీ



పోరాటం కొనసాగిస్తుందని, వారికే ఎల్లవేళలా తమ పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బిఎస్‌పి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదిర్వ మహతి రమేష్‌తో పాటు రాష్ట్ర పాటు రాష్ట్ర నాయకులు తెలంగాణలో గల అన్ని జిల్లాల నాయకులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్, సోమ లక్ష్మి, నర్సంపేట నియోజకవర్గం ఎం.ఎల్.ఏ అభ్యర్థి డ్యాగల శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి బుర్రి సాగర్, నాయకులు, జన్ను అనిల్, రాజు, మండల మహిళా కన్వీనర్ జన్ను నీలిమ, దాదాపు 15 ప్రతిపక్ష పార్టీలు నేడు జరిగిన నిరసన దీక్షకు హాజరై తమవంతు మద్దతుగా నిలవడంతో పాటు నిరుద్యోగ, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు తెలిపారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## -సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు

*చిట్యాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త*



అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుంటూరుపల్లి సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్వ ఇంద్రియాలలో కన్ను ప్రధానమైనదని, కంటి చూపు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కోంటున్న కంటి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా శిబిరాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. సమస్యల ఆధారంగా మందులు, అద్దాలు పంపిణీ చేసి అవసరమైన వారికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు, సిబ్బంది ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గోన్నారు.

# ఉచిత మీ సేవ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవరగనంలోని 27వ డివిజన్ ఎన్‌విఆర్ నగర్‌లో జీవో 58, 59 అమలుకై ఉచిత మీ సేవ దరఖాస్తు కేంద్రాన్ని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. గుడిసెవాసుల కోసం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవో 58, 59 అమలులో భాగంగా నిరుపేదలైన గుడిసెవాసులకు పట్టాలను అందించడమే ద్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు. తూర్పు నియోజకవర్గంలో పేదలకు పట్టాలను అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని దరఖాస్తుకు అయ్యే ఖర్చును కూడా తానే వ్యక్తిగతంగా బరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గుడిసెవాసులు ఎవరు డబ్బుకు చెల్లించాల్సిన అవసరం లేదని కేవలం వారికి సంబందించిన పత్రాలతో మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, డివిజన్ అధ్యక్షులు పోలెపాక యాకుబ్, బిఆర్ఎస్ నాయకులు, మర్రి శ్రీనివాస్, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజశ్రీ కోళ్లతో అధిక ఆదాయం

## - కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న

*రాయపర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

రాజశ్రీ కోళ్లతో అధిక ఆదాయం లభిస్తుందని కృషి విజ్ఞాన శాస్త వేత్త డాక్టర్ రాజన్న అన్నారు. నరసింహరావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి గిరిజన ఉప ప్రణాళిక కింద రాయపర్తి మండలంలోని జైరాం గ్రామ పంచాయతీ పరిధిలోని సుఖ్యతండా, దరియతండా, శ్రీరామ్‌నర్‌తండా, జైరాం తండాలోని 175 రైతులకు పెరటిలో పెంచుకోవడానికి అనువైన రాజశ్రీ కోళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వాళ్లల్లో ప్రొటిన్ లోపం ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా గర్భిణీలకు అవసరమైనటువంటి ప్రొటిన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం, ఎనిమియా ఉండడం జరుగుతుందని అందుకని పీవి నరసింహరావు పశు విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణంలో పెంచుకొనడానికి వీలైనటువంటి వారు ఇంటి ఆవరణంలో పెంచుకొనడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఈ రాజశ్రీ కోళ్ళ మామునూరు కేవికెలో ఆరు వారాల పాటుగా పెంచి వాటికి అవసరమైన వ్యాది నిరోధక టీకాలు అన్ని ఇచ్చిన తర్వాత ఈ రైతులకు పంపిణి చేయడం జరిగుతుందన్నారు. ఈ కోళ్లు ఐదు నుండి ఆరు మాసాలకు గుడ్డు పెడుతాయని మొత్తం 72 వారాలలో సుమారుగు 150 నుంచి 160 గుడ్డు పెడుతుంది. ఇది మన దేశవాళి కోళ్ల కన్న మూడు రెట్లు అధికం. అదేవిధంగా పెట్టులు కొలోన్నర, పుంజులు రెండు కిలోల బరువు పెరుగుతాయన్నారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కుక్కలు, పిల్లులు, జంతువుల నుంచి కాపడుకోవడానికి వీటిలో కాళ్లు పొడవువుగా ఉంటాయని వీటి ద్వారా వచ్చినటువంటి గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకొని కూడా పెంచుకవచ్చని, పిల్లలను సుమారు ఒక పది రోజులు ఒకే చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి ఒక బల్బ్‌ను ఉంచినట్లయితే వాటికి కావలిసినటువంటి ఉష్ణోగ్రత అందుతుంది. అవి తొందరగా పెరటడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు పద్మ, రవి, ఎంపిటిసి భూక్య గోవిందు, వార్డు మెంబర్ ఉపన్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.శశాంక్, డా.సాయికిరణ్, డా.రాజు,డా.గణేష్, రైతులు వెంకన్న, రవి పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లను సమన్వయంతో నిర్వహించాలి



మహబూబాబాద్, ఏప్రిల్18, (ప్రభాతవార్త) ధాన్యం కొనుగోళ్లను సమన్వయంతో నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రబీసీజన్ దాన్యం, మొక్కజొన్నకు సంబందించి మిల్లర్స్, రవాణా యాజమానులు, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులతో సమన్వ య సమావేశం నిర్వహించారు. రబీసీజన్‌లో ధాన్యం 2.30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నందని అంచనా ఉందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో 234 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, రైతులకు టెంట్, చల్లని త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఉండాలని నిర్వహకులను ఆదేశించారు. కేంద్రానికి తీసుకవచ్చే ధాన్యం ప్యాడి క్లీనర్‌లతో శుభ్రపరుచుకొని నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే తీసుకవచ్చేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తేమశాతం 17 ఉండే విధంగా చూడాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను ఆధార్‌నెంబర్, బ్యాంక్ ఖాతానెంబర్‌లను రిజిస్టర్‌లో ఎంట్రీ చేస్తూ అదేరోజు లారీల ద్వారా మిల్లర్స్‌కు రవాణా చేయాలన్నారు. హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రక్‌షీట్‌లో ధాన్యం వివరాలు నమోదు చేయాలని, ట్రక్‌షీట్ ఇవ్వడంతో రైతుఖాతాలో సొమ్ము జమ అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కొమురయ్య, డిఆర్‌డివో సన్యాసయ్య, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, సివిల్‌సప్లై మేనేజర్ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, వెంకటరెడ్డి, రాజశేఖర్, మధుకర్, హరిప్రసాద్, 16మండలాల తహశీల్దార్‌లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్దే ప్రధాన లక్ష్యం



మహబూబాబాద్, ఏప్రిల్18, (ప్రభాతవార్త) మహబూబాబాద్ మున్సిపాలిటీని అభివృద్ది చేయడమే ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో పత్తిపాక, మందుల బజార్‌కాలనీలో మున్సిపల్ ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా 50లక్షల అభివృద్ది పనుల ఎంపిక కొరకు వార్డులో స్థానిక నాయకులతో కలిసి వీదివీది తిరుగుతూ చేయాల్సిన అభివృద్ధి పనులను ప్రజల సమక్షంలో ఎంపిక చేశారు. అనంతరం కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు రామరాజు యాకన్న ఆధ్వర్యంలో పులిపాక నాగరాజు, లంక రమేష్, ఆగుర్తి శ్రీను, బట్టు రాకేష్, గండం రమేష్, ఇన్నారపు రంజిత్‌తోపాటు మరో 50మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. . రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ఇంకా మిగిలిన సమస్యలు ఏమైనా ఉంటే తన వద్దకు తీసుకోస్తే పరిష్కరిస్తానని అన్నారు. ప్రతి కార్యకర్త నామీద నమ్మకంతో పార్టీలోకి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని మనస్పూర్తిగా పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల ఎలేందర్, అలువాల రాజయ్య, కొంగర కుమార్, గొర్రె రవి, బట్టు శంకర్, అలువాల జోగన్న, రాంబాబు, రాము, అశోక్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాకుల జాతర





మరిపెడ, ఏప్రిల్18, (ప్రభాతవార్త) మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల శ్రీ వెంకటేశ్వరస్వామి(బాలొసింగ్ బావ) వారి జాతర మంగళవారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ నిర్వహకులు నిర్వహించారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మహబూబాబాద్ జిల్లా ఎంపి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత గిరిజనుల సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారికి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సేవయార్థం ఆలయ కమిటీ నిర్వహకులు చలువ పందిళ్ల వేసి త్రాగునీరు, విద్యుత్‌సౌకర్యం తదితర మౌళిక సదుపాయాలు కల్పించారు. భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మరిపెడ సిఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పిహెచ్‌సి వైద్యాధికారి రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. స్వామివారి ఊరేగింపు, బండ్లుతిరుగుట కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి



మరిపెడ, ఏప్రిల్18, (ప్రభాతవార్త) చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు దొంతులేనిన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం పూర్తి అయి నాలుగేళ్ల అవుతున్నా తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో జారీచేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. జీవో నెం.26ప్రకారమే తమను రెగ్యులరైజ్ చేయకుండా తత్సారం చేయడం తగదన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సిఎం కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామి మేరకు 4సంవత్సరాలు ప్రొహిబిషన్ పూర్తిచేసుకున్నందున వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ నెల 28వరకు ప్రభుత్వం తరుపున ఎలాంటి స్పందన లేకుంటే నిరవదిక సమ్మెకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రామోజి, జక్కుల నరేష్, సుమలత, లావణ్య, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు అందే వరకు కృషిచేస్తాం



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్18, (ప్రభాతవార్త) మున్సిపాలిటీ కేంద్రంలోని 22వ వార్డు ప్రజలందరికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందేవరకు కృషిచేస్తానని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ అన్నారు. మంగళవారం వార్డులో టీఎస్‌పి నిధులతో నిర్మిస్తున్న మెటల్‌రోడ్ పనులను ప్రజలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వార్డులో అన్ని పనులను పూర్తిచేస్తున్నామన్నారు. సిసి రోడ్‌లు, సిసిడ్రైన్‌లు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చిరాం, నాగన్న, ప్రసాద్, లక్ష్మారెడ్డి, ఉపేందర్, పెరుగు కుమార్, రేపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, పద్మ, సాగర్, వెంకన్న, షఫీ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ద్వారానే బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్18, (ప్రభాతవార్త) ఆనాడు తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించిన తర్వాతనే బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం వచ్చిందని పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం రోటిబండ తండా గ్రామపంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీని ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ది జరిగిందని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామాలకు, తండాలకు జన్మభూమి ద్వారా మంచినీటి ట్యాంకులు, రోడ్లు, పాఠశాలలు, రైతులకు సాగునీటి కాల్వలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి కీలకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య సునిత, నాయకులు ప్రేమ్‌చందవ్యాస్, అజ్మీర సుమన్, బాలు, రాజేష్,వీరన్న, రంగ్య, గణేష్,మంచ్య,భారతి,దస్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలి




మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్18, (ప్రభాతవార్త) గ్రామపంచాయతీ అధికారులుగా నియమించే క్రమంలో ప్రభుత్వం జూనియర్ కార్యదర్శులకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సుందర్‌నాయక్ అన్నారు. మంగళవారం ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలు ధరిస్తూ విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయకుండా తత్సారం చేస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శేఖర్, కోశాధికారి పార్వతి, కృష్ణవేణి, ఉపేందర్, వెంకన్న, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కిట్ల్ పంపిణీ



కురవి, ఏప్రిల్18, (ప్రభాతవార్త) మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సొదరులకు ఎంపిపి గుగులోతు పద్మావతి, తహశీల్దారు ఇమ్మానుయేల్, ఎంపిడివో సరస్వతిలు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవినాయక్, వైస్ ఎంపిపి నర్సయ్య, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తాఫా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో ఖబరస్తాన్‌ను నిర్మించాలి



కురవి, ఏప్రిల్18, (ప్రభాతవార్త) మండలంలోని కొన్ని గ్రామాల్లో ముస్లింలకు కేటాయించిన స్థలం అన్యాక్రాంతం అవుతుందని ప్రభుత్వం వెంటనే చొరవతీసుకొని అట్టి స్థలంలో ఖబరస్తాన్‌ను నిర్మించి ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా కోరారు. మంగళవారం మండలకమిటీ ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినం సందర్భంగా కొంతమంది ముస్లింలకే దుస్తులు పంపిణీ చేస్తున్నారని ఇంకా అనేకమంది నిరుపేద ముస్లింలు ఉన్నారని వారందరికి దుస్తులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ముస్తాఫా, ఖాజామియా, ఎస్.కె రఫి, పాషా పాల్గొన్నారు.

# ప్రతి పండుగకు ప్రభుత్వ కానుకలు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు జరుపుకుంటున్న ప్రతి పండుగకు ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబ పెద్దగా, పెద్దన్నగా ప్రజలకు నూతన వస్త్రాలను అందించే సాంప్రదాయం నేర్పిన ముఖ్యమంత్రి నేడు రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లీంలకు రంజాన్ గిఫ్టు కానుకను అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే భానోతు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రంజాన్ దుస్తుల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ....గత పాలకులు ఏపండుగలను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో మాత్రమే బతుకమ్మ పండుగకు మహిళలకు చీరెలు, క్రిస్టియన్లకు క్రిస్మస్ పండుగకు, ముస్లీంకు రంజాన్ పండుగకు వస్త్రాలను అందచేస్తున్న మహానీయుడు కేసిఆర్ అన్నారు. అదే విధంగా ప్రజలకోసం అనేక సంక్షేమాలను అందచేస్తూ యావత్తు భారతదేశం తెలంగాణవైపు చూసే పరిస్థితిని తీసుకొస్తున్న మహానాయకుడు కేసిఆర్ అన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మానుకోట నియోజకవర్గంలో తాము ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ యోగేశ్వర్‌రావు, స్థానిక సర్పంచ్ బీరవెళ్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, మండల కోప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, ముస్లీం నాయకులు జహుర్‌పాషలతోపాటు వివిద గ్రామాల ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరులో...

తొర్రూరు : గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రప్రభుత్వం ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్యతో కలిసి ప్రభుత్వం మంజూరు చేసిన రంజాన్‌కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ముస్లింలను పట్టించుకోలేదని సిఎం కేసీఆర్ ప్రభుత్వం నిరుపేద ముస్లింలను గుర్తించి వారు రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవడానికి కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె అంకుస్, మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, శీలం లింగన్న, సలీం, మైపాషా, యాకుబ్‌పాషా, అబ్బాస్, భాషా తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే వీఓఏల సమస్య పరిష్కరిస్తాం : కాంగ్రెస్

మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్

నెల్లికుదురు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐకెపి వివోఏల సమస్యను పరిష్కరిస్తామని, వివోఏలు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవేనని వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాల్సిందేనని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మహబూబాద్, డోర్నకల్ నియోజకవర్గాల ఇంచార్జ్ ఎడవెల్లి క్రిష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో వివోఏలు చేస్తున్న నిరవధిక దీక్షను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా సమస్యలను పట్టించుకునే వారు లేరన్నారు. ప్రజలకు అందాల్సిన నిత్యవసర సరుకుల ధరలు అందకుండ పోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో గ్యాస్ సిలిండర్ ధర కేవలం 5వందలు ఉండేదని, తిరిగి అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ ధరను 5వందలకు తీసుకరానున్నామన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలను ఓడించి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటీసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యతోపాటు పలువురు కాంగ్రెస్‌నాయకులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు. కాగ దీక్షలో పాల్గొన్న మండలంలోని వివిద గ్రామాలకు చెందిన వివోఏలు గౌరవ అధ్యక్షులు బిర్రు యాకయ్య, ఎండి నసిహత్‌బేగం, ఇందిర, రాధిక, విజయలక్ష్మి, విజయలక్ష్మి, ఉష, ఉపేందర్, స్వేత, కవిత, శ్రీను, హైమావతి, స్వప్న, బాలాజీ, మంజుల, కవిత, రాము, అశోక్, రాజేందర్, సరితతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కేసిఆర్‌తోనే సుస్థిర పాలన

-అదరించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

-ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



దేశంలో మత విద్వేషాలు లేకుండా సుస్థిరపాలన అందించగల సామర్థ్యం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కే సాధ్యం అవుతుందని మహబూబాద్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. ...తెలంగాణ రాష్ట్రం సాధనకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించుకుని కేవలం 9ఎండ్లలోనే బిఆర్ఎస్ పార్టీపెట్టి, జాతీయ స్థాయిలో బిజెపి పార్టీకి ప్రత్యా మ్నాయంగా నిలిచిం దన్నారు. రాబోవు ఎన్నికల్లో కేసిఆర్ ప్రధానిగా బిఆర్ఎస్ పార్టీ భారతదేశానికి దిశానిర్దేశ్యం చేయనున్నందన్నారు. దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించినందున బిజెపి పార్టీని చిత్తుగా ఓడించడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ....వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించినట్లైయితే డోర్నకల్ అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. గతంలో ఏముఖ్యమంత్రి ప్రవేశపెట్టనటువంటి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. దానిలో భాగంగానే పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా, కాళేశ్వరం నీటితో పంటలు సశ్యశ్యామలం, వివిద రకాల పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ల వంటి అనేకం ఉన్నాయన్నారు. తాను ఎల్లవేళల నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ 6సార్లు ఎమ్మెల్యే సేవలందిస్తున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో తమను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపుడి నవీన్, జడ్పివైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకులు రవిచంద్ర, ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, వైస్ ఎంపిపి జాటోతు దేవేందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, అర్ఎస్ఎస్ మండల కమిటీ సభ్యులు మదుసూదన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ నంపెట రాము, సర్పంచ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్, రవినాయక్, జిల్లాల నాయకులు దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు రజితారెడ్డి, యాదలక్ష్మి, వివిద గ్రామాల ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పలు ప్రాంతాలల్లో ఆటోరిక్షా ద్వారా ఇంటి పన్నులు, నల్లా పన్నులు, లైసెన్స్ బిల్లులను సకాలంలో చెల్లించాలని కోరుతూ మున్సిపాలిటీ అధికారులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను చెల్లించిన వారికి 5శాతం రియితీ కల్పించడం జరుగుతుందని అన్నారు. పన్ను బకాయి ఉన్న ఇంటి యజమానులు త్వరితగతిన చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉపేందర్, వెంకన్న, రాజశేఖర్, దస్రు, మాచర్ల మురళి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

-మద్యం వ్యాపారులతో అధికారుల కుమ్మక్కా..?

-కొనుగోలు చేస్తే బిల్లులు ఉండవు

-అనుమతుల్లేకున్నా మద్యం ప్రియులకు సౌకర్యాలు

-గతంలో అధికారులపై చర్యలు తీసుకున్నా మారని తీరు

తొర్రూరు రూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త



మద్యం టెండర్ల సమయంలో నిబంధనల ప్రకారం మద్యం దుకాణ యాజమానులు విక్రయాలు జరపాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ అందుకు భిన్నంగా తొర్రూరు ప్రాంతంలో కొంతమంది అధికారుల కనుసైగల్లో మద్యం దుకాణదారులు మద్యం విక్రయాలు జరిపినప్పటికీ బిల్లులు ఇవ్వకుండా అధిక మొత్తంలో ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు గ్రామాలతోపాటు తండాలల్లో , పట్టణ శివారు ప్రాంతాలల్లో ఎక్కడ చూసినా బెల్ట్‌షాపుల రాజ్యం జోరుగా సాగుతుంది. ప్రతిరోజు బెల్ట్‌షాపుల విక్రయదారులు వైన్స్ నుండి మద్యాన్ని తీసుకొచ్చే సమయంలో అధిక ధరలకు ఇస్తున్నారని కొంతమంది బెల్ట్‌షాపు బాధితులు బహటంగానే ఆరోపిస్తున్నారు. ఇందులో అన్ని వైన్స్ దుకాణాలు ఒక వ్యక్తి కనుసైగల్లోనే మూడు పువ్వులు, ఆరుకాయల్లాగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని అధికారులకు కొంతమంది మద్యం ప్రియులకు ఏ సమయంలో ఏం కావాలన్నా ఆ వ్యక్తి ద్వారానే క్షణాల్లో అక్కడకు చేరుకుంటాయనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది అనేకసార్లు మద్యం దుకాణాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపట్ల గతంలో అధికారులకు పిర్యాదులతోపాటు సమాచారం ఇచ్చినప్పటికీ కనీసం తనిఖీలు చేసిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత కొన్నినెలల క్రితం ఇదేవిదంగా సంబందిత ఎక్సైజ్‌శాఖ ఒ అధికారి ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులు విదుల నుండి తొలగించిన సంఘటనలు ఉన్నాయి. ఇంత జరిగినప్పటికీ సంబందిత శాఖ అధికారులకు ఎందుకు పట్టింపులేదో అర్ధంకాని పరిస్థితి అని పలువురు చర్చించుకుంటున్నారు. బెల్ట్‌షాపుల్లో ధరలకు హద్దే ఉండదు. ఇకపోతే వైన్‌దుకాణాల్లో అంతే సంగతులు. మద్యం సేవించడానికి అనుమతులు లేకున్నప్పటికి యదేచ్ఛగా ప్రత్యేక గదులను ఏర్పాటు చేసుకొని మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తొర్రూరు ప్రాంతంలో జరిగే మద్యం అక్రమ దోపిడిని అరికట్టాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా మహేష్

తొర్రూరు రూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త



జాతీయ హక్కుల సాదన కోసం నిరంతరం పనిచేస్తున్న మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల మహేష్ జాతీయ మాలమహానాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పోలిట్ బ్యూరో చైర్మన్ అశోదభాస్కర్, జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతానికి అందరి సహకారంతో తనవంతు కృషిచేస్తానని అన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని కంటిచూపుతో బాదపడుతున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో కౌన్సిలర్ కొలుపుల శంకర్‌తో కలిసి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం సరిగ్గా అందించండి



గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



వాటర్‌ట్యాంకు వృథానీరు...ప్లేట్లు కడుగుతున్న వర్కర్

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్నభోజన పథకం సక్రమంగా అమలు పరచే దిశగా ఉపాధ్యాయులు ధృష్టి సారించాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం కోరారు. మండలంలోని పొనుగోడు జెడ్పీ హైస్కూల్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అప్పుడు మధ్యాహ్నభోజన సమయం కావడంతో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న చోటికి వెళ్లి వంటలను పరిశీలించారు. అన్నం ముద్దముద్దగా ఉండడాన్ని చూసి ఆయన అభ్యంతరం వ్యక్తం చేసారు. విద్యార్థులకు ఈ విధంగా వండి వడ్డించడం సరైంది కాదన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రతి నిత్యం మెనూ ఖచ్చితంగా పాటిస్తున్నారని హెచ్‌ఎం పూల్‌సింగ్ తెలిపారు. అన్నం ముద్దముద్దగా కాకుండా చూసుకోవాలని కాసిం ఆదేశించారు. విద్యార్థులకు ఆయన భోజనం కూడా వడ్డించారు. ఇదిలా ఉండగా మధ్యాహ్న భోజనం వండి వడ్డించే చోట పక్కనే భగీరథ వాటర్ ట్యాంక్ వృథా నీటి కాలువ ఉండడంతో కొంత అపరిశుభ్రత కనిపించింది. అదేమీ పట్టించుకోకుండా అక్కడే మళ్లీ అన్నం తిన్న ప్లేట్లు, గిన్నెలు కడుగుతుండడంతో మరింత బురదగా మారి దుర్గంధం వెదజల్లే విధంగా తయారైంది. కాగా ట్యాంకు నుండి వచ్చే వృథా నీరు నిల్వ ఉండకుండా కాలువ కట్టించాలని గ్రామపంచాయతి వారిని కోరినట్లు హెచ్‌ఎం పూల్‌సింగ్ తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్న ఈ పరిస్థితిని నివారించే దిశగా గ్రామపంచాయతి నుండి సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, పూర్వ హెచ్‌ఎం రజిత పాల్గొన్నారు.

## మరో బ్యాంకు ఏర్పాటు చేయాలి



కొత్తగూడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఏజెన్సీలోని కొత్తగూడ మండల కేంద్రంలో మరో వాణిజ్య బ్యాంకును ఏర్పాటు చేయాలని బిజెపి గిరిజన మోర్చా వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్‌నాయక్ డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం ఆయన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్‌కు వినతిపత్రం అందజేసారు. కొత్తగూడ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఎస్టీ కార్పోరేషన్ రుణాలకు ఎంపికైన లబ్దిదారులకు ఎలాంటి షరతులు లేకుండా వారికి బ్యాంక్ అకౌంట్స్ తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. మండలంలోని గిరిజనులతో పాటు బ్యాంకు అవసరాలు ఉన్న ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలో మరో బ్యాంకు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పాఠశాలలు తనిఖీ చేసిన డిఇఓ

కేసముద్రం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



కేసముద్రం మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయన సందర్శన సమయంలో విధుల్లో హాజరు లేని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసారు. వారిద్దరికి ఒకరోజు వేతనం కట్ చేయాలంటూ ఎమ్యీఓను ఆదేశించారు. విలేజి ఉన్నతపాఠశాలలో ఉన్న జిల్లా పాఠ్యపుస్తకాలు గోదాంను డిఇఓ ఈ సందర్భంగా పరిశీలించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద పాఠశాలల్లో జరుగుతున్న పనులను కూడా జిల్లా విద్యాధికారి పరిశీలించి పలు సూచనలు చేసారు. డిఇఓ వెంట నోడల్ హెచ్‌ఎంలు కొత్త జగన్మోహన్‌రెడ్డి, హరినాథ్, శ్రీనివాస్, సిఆర్‌పి మురళి పాల్గొన్నారు.

# దేవేందర్‌రావు సేవలు శ్లాఘనీయం

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విద్యా వ్యాప్తి కొరకు శ్రీనిధి విద్యాసంస్థల అధిపతి దివంగత మోత్కూరి దేవేందర్‌రావు అందించిన సేవలు శ్లాఘనీయమని జెడ్పీ కోప్షన్ సభ్యుడు ఎండి కాసిం కొనియాడారు. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన దేవేందర్‌రావు ద్వితీయ వర్థంతి సందర్భంగా మంగళవారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత స్థానిక నాయకులతో కలిసి గ్రామ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న దేవేందర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కాసిం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేవేందర్‌రావు స్థాపించిన శ్రీనిధి విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, కోవిడ్ బారిన పడి ఆయన మృతి చెందడం విద్యావ్యవస్థకు తీరని లోటని కాసిం ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీం, సర్పంచ్ నలమాస వెంకన్న, మాలమహానాడు జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్, కళాకారుడు నందిఅవార్డు గ్రహీత పెరుమాండ్ల శ్రీనివాస్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, సొసైటీ డైరెక్టర్



ఎడ్ల రమేష్, బాలునాయక్, నితిన్‌చంద్ర, కూతురు శ్రీనిధి, హెచ్‌ఎం పూల్‌సింగ్, దేవేందర్‌రావు బంధువులు తదితరులు సతీమణి స్వేత, కుమారుడు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలంలో రంజాన్ దుస్తుల పంపిణి



కేసముద్రం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఇనుగుర్తి మండలంలోని నిరుపేద ముస్లిం కుటుంబాల వారికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రంజాన్ దుస్తులను పంపిణి చేసారు. ఈమేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అదే విధంగా 9 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెకు క్కలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, బిఆర్ఎస్ రా ష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, నజీర్‌అహ్మద్, దామరకొండ నవీన్, దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సమ్మె శిబిరంలో బిఆర్ఎస్ నాయకులు



గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కొరకు మండలంలోని ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరింది. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో విఓఎలు బైఠాయించి నినాదాలు చేసారు. కాగా ఈ సమ్మె శిబిరాన్ని అధికారపార్టీకి చెందిన జెడ్పీ కోప్షన్ సభ్యుడు ఎండి కాసిం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీం లతో పాటు ఆ పార్టీ నాయకులు కొందరు సందర్శించారు. విఓఎ లకు సంఘీభావంగా వారితో పాటు కొద్దిసేపు శిబిరంలో కూర్చున్నారు. విఓఎల సమస్యలను ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా సమ్మెలో పాల్గొంటున్న విఓఎలు రెండు రోజుల్లో రెండు చోట్ల తమ సమ్మె శిబిరాన్ని కొనసాగించగా డ్రెస్‌కోడ్‌ను పాటిస్తూ శిబిరంలో పాల్గొంటున్నారు.

## రెండు గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శన

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని రెండు గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు సర్పంచ్‌లు 'బలగం' సినిమా ప్రదర్శన ఏర్పాటు చేసారు. గ్రామగ్రామాన బలగం సినిమా ప్రదర్శన ట్రెండ్ కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో గ్రామాల్లో సినిమా ప్రదర్శన చేయించేందుకు నాయకులు పోటీపడుతున్నారు. ఇప్పటికే గూడూరు మండల కేంద్రంతో సహా మండలంలోని పలు గ్రామాల్లో ఈ సినిమా ప్రదర్శన చేపట్టగా తాజాగా సోమవారం రాత్రి మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ గ్రామంలో అక్కడి సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ ఆధ్వర్యంలో, జాతీయ రహదారిపై ఉన్న వెంగంపేట గ్రామంలో సర్పంచ్ కట్ల భవానీవిష్ణుల ఆధ్వర్యంలో 'బలగం' సినిమాను ఎల్ఇడి స్క్రీన్‌ల సహాయంతో తమ గ్రామాల ప్రజలకు చూపించారు.

## గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్, ఏప్రిల్18, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తొలుత నేరుగా విద్యార్థుల వద్దకు వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలని, ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైరం పెంపొందించే విధంగా బోధించాలని ఉపాద్యాయులకు సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ బడుగు,బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా భోజన వసతితో పాటు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. ఒక్కొ విద్యార్థికి ఏటా రూ.1.25లక్షలు ఖర్చుచేస్తూ కార్పోరేట్‌స్థాయి స్థాయి విద్యను అందించడం జరుగుతుందన్నారు. సిఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. 6శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. మంత్రి వెంట జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, ఇతర అధికారులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు



### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇప్పటికే సంబంధిత సిబ్బందికి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 111 సహకార శాఖ ఆధ్వర్యంలో 89కేంద్రాల నిర్వహణకు ఆదేశాలు జారీచేశామని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని సంబంధిత విభాగాల సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా డీపీఎంలు, ఏపీఎంలు, కమ్యునిటి కోఆర్డినేటర్లు, సీసీ కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులు కల్పించాలని తాగునీరు,మరుగుదొడ్లు, టెంట్లు, కుర్చీలు,కరెంటు,గన్నీ సంచులు, తేమశాతం కొలిచే యంత్రాలు, అన్ని రిజిష్టర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ధాన్యం తేమశాతం సరిచూసుకుని టోకెన్లు ఇవ్వాలని కొనుటోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రశీదులు రైతులకు ఇవ్వాలని,ఆన్‌లైన్ ప్రోక్రూట్మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా రైతు వివరాలు నమోదు చేయాలన్నారు. ధాన్యం రవాణా చేయు విషయంలో వాహనాలు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. సెంటర్లలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇప్పటికే పలుదఫాల్లో నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మరొక్కసారి ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని విభాగాల సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఎంవో నాగేశ్వర శర్మ, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, ఏపీడీ నూరుద్దీన్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం గురించి సమావేశం

**రాయపర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం బంధన్ పల్లి, కొత్తూరు, ఏకె తండ, సూర్య తండా గ్రామాల పరిధిలో త్వరలో జరిగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గురించి ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సంహా నాయక్, రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజు నాయక్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోత్ వసుంధర్, ఏకే తండా పార్టీ ఇంచార్జి గారే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం

### అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేసిన మెజార్టీ కౌన్సిలర్‌లు

**భూపాలపల్లి, ఎప్రిల్18, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులపై అవిశ్వాసం వ్యక్తం చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు 20 మంది కౌన్సిలర్‌లు మంగళవారం పిర్యాదు చేశారు. ఈ అంశం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. భూపాలపల్లి పురపాలక సంఘం కౌన్సిలర్‌లుగా ఎన్నికై మూడు సంవత్సరాలు గడవగా ఇప్పటి వరకు తమ వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోగా ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవ్వకుండా అగౌరవ పరచటంతో పాటు చైర్ పర్సన్ , వైస్ చైర్మన్‌లు ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవటాన్ని నిరసిస్తూ వారిపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేసిన వారిలో కౌన్సిలర్‌లు ఆకుదారి మమత, పిల్లలమర్రి శారద, ఎడ్ల మౌనిక, కొక్కుల స్వరూపరాణి, నూనే రాజు, తొట్ల సంపత్, మంగళపల్లి తిరుపతి, ధార పూలమ్మ, ముంజంపల్లి మురళీధర్, నాగుల శిరీష, కుర్మిల్ల రజిత, చల్లా రేణుక, జక్కం రవికుమార్, ముంజాల రవీందర్, మేకల రజిత, సిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారిక, చల్లూరి మమత, మాడ కమల ఉన్నారు. అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు పిర్యాదు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ గత కొంత కాలంగా ఏక పక్షంగా కౌన్సిలర్‌లను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించటంతో పాటు అభివృద్ది పనుల విషయంలో కౌన్సిలర్‌లను భాగస్వామ్యం చేయనందున నిరసన తెలుపుతూ అవిశ్వాసం కోసం పిర్యాదు చేయటం జరిగిందని వెల్లడించారు. గతంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకుపోవటం జరిగిందని, ప్రజలతో ఎన్నుకోబడిన తమకు సరియైన గుర్తింపు లభించనందున ఈ అవిశ్వాసంకు నిర్ణయం తీసుకోవటం జరిగిందని వెల్లడించారు.





## నల్లాలు బంద్... ట్యాంక్ నీళ్లకు లైన్



**గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

తమ తండాలో వారం రోజులుగా నల్లాలు రావడం లేదంటూ ఏకంగా మిషన్ భగీరథ ట్యాంకు వద్దనే నీళ్లకోసం లైన్ కడుతున్నారు ఆ తండావాసులు. మండలంలోని పొనుగోడు శివారు టేకులతండా వద్ద ఈ పరిస్థితి వెలుగు చూసింది. తండాలోని నల్లాల ద్వారా నీరు రాకపోవడంతో సమీపంలోని భగీరథ ఓహెచ్ఎస్ఆర్ వద్దకు వెళ్లి తండావాసులు నీళ్ల తెచ్చుకుంటున్నారు. అదికూడా భగీరథ వాటర్‌మన్ ఔదార్యంతో ఈ సౌలభ్యం పొందుతున్నారు. నీళ్ల ట్యాంకు వద్ద తండావాసులు నీళ్ల పట్టుకుంటున్న దృశ్యం మంగళవారం ఆ మార్గంలో వెళుతున్న విలేకరుల ధృష్టిని ఆకర్శించింది. దగ్గరికి వెళ్లి విశయం తెలుసుకోగా నల్లాల ద్వారా తమకు వారం రోజులుగా నీళ్ల రావడంలేదని, తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని అక్కడున్న మహిళలు వాపోవడం గమనార్హం. వాటర్‌మన్ ఓహెచ్ఎస్ఆర్‌ను శుభ్రం చేసేందుకు అక్కడికి రావడాన్ని గమనించిన తండావాసులు ఒక్కసారిగా బిందెలు, బకెట్లతో ఓహెచ్ఎస్ఆర్ వద్దకు పరుగులు తీసారు. వాటర్‌మన్ నీళ్ల విప్పడంతో వాటిని పట్టుకున్నారు. భగీరథఅధికారులు...జర పట్టించుకోండి...వేసవి ప్రతాపం ఇంకా ముందుముందే ఉంది...గ్రామాలలో ప్రజల గొంతెండకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది సుమా!

## మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఘన గారికి స్వాగతం

### డివిజన్ డీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్



**హసన్ పర్తి, ప్రభాతవార్త ఎఫ్రిల్ 18:**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు యువజన సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు డావి శ్రీనివాస్ గౌడ్ వరంగల్ పర్యటనలో భాగంగా వారిని 66వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, జై గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్, జై గౌడ సంఘం నాయకులు బొమ్మెర వంశీ గౌడ్, చిర్ర శ్రీనివాస్ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు

**వేలేరు, ప్రభాతవార్త ఎఫ్రిల్ 18:**

వార్త కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు మల్లికుదుర్ల గ్రామంలో మంగళవారం మరమత్తులు చేపట్టారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సోమవారం మల్లికుదుర్ల గ్రామంలో మోటుర్ పైపులు, మొక్కజొన్న, గడ్డివాము దగ్ధవాము విషయం విధితమే. ప్రాణాపాయం వాటిల్లక ముందే అధికారులు అప్రమత్తం అయ్యారు. కరెంట్ వైరు లూప్ తో వేలాడుతున్న ప్రతీ చోట కొత్త పోల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ, ఏడి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ బావుల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామాలలో లైన్మెన్ స్పందించకపోతే, మాకు ఫెన్ చేసి సమస్యలు తెలుప వచ్చన్నారు. వర్షాకాలం వచ్చేసరికి రైతులకు ఇలాంటి ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా కరెంటు వైర్లు లూజ్ ఉన్న దగ్గర ఐడెంటిపై చేసి దాదాపు 500 కరెంటు పోల్స్ నుటుతామని ఏడి రాజు, ఏఈ కుమారస్వామి తెలిపారు.

